ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు ,
జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి
పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts
సంపుటి - 03 సంచిక -128 పేజీలు - 8 వెల - 03/- మంగళవారం 25 ఆగస్టు 2026

# ఫుడ్ ప్రాసెసింగ్‌తో పంటలకు విలువ

## ప్రపంచ మార్కెట్లే లక్ష్యం: సీఎం చంద్రబాబు




- దేశీయ పాప్‌కార్న్ విత్తనాలను ఆవిష్కరించిన ఉపరాష్ట్రపతి, సీఎం
- ఫుడ్ ప్రాసెసింగ్‌తో వ్యవసాయ ఉత్పత్తులకు విలువ జోడింపు
- ఆంధ్రా పాప్‌కార్న్, అరకు కాఫీలను గ్లోబల్ బ్రాండ్లుగా తీర్చిదిద్దడమే లక్ష్యం
- రాయలసీమను ఉద్యాన హబ్‌గా మార్చేందుకు భారీ ప్రణాళిక
- నదుల అనుసంధానంతో నీటి భద్రత సాధిస్తామన్న చంద్రబాబు




**ఏలూరు ఆగస్టు 24 ,(రిపబ్లిక్ న్యూస్):**
వ్యవసాయ, ఉద్యాన ఉత్పత్తులకు ఫుడ్ ప్రాసెసింగ్ ద్వారా విలువ జోడించి, అంతర్జాతీయ మార్కెట్లకు ఎగుమతి చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు పునరుద్ఘాటించారు. ఫుడ్ ప్రాసెసింగ్ ప్రక్రియతో ఉత్పత్తుల విలువ పెరిగి, రైతులకు ప్రయోజనం కలగడమే కాకుండా రాష్ట్రంలో సంపద సృష్టి జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. సోమవారం ఏలూరు జిల్లా ముసునూరు వద్ద ఏర్పాటు చేసిన 'గార్మే పాప్ కార్నికా' నాన్-జీఎంఓ హైబ్రీడ్ మొక్కజొన్న విత్తనాలను ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, గవర్నర్ అబ్దుల్ నజీర్‌తో కలిసి ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. అనంతరం దేశంలోనే అతిపెద్ద పాప్‌కార్న్ ప్రాసెసింగ్ యూనిట్‌ను సందర్శించారు. **మిగతా 2లో...**

# కొత్త రకం పాప్ కార్న్ హైబ్రిడ్ సీడ్

## ఏలూరు జిల్లా ముసునూరులో ఆవిష్కరించిన ఉపరాష్ట్రపతి



- ముఖ్యమంత్రి చంద్రబాబుపై ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ ప్రశంసలు
- రాష్ట్ర ప్రగతిని కాంక్షించే జాతీయవాది అంటూ కితాబు
- రైతులే దేశానికి వెన్నెముక అని స్పష్టం చేసిన రాధాకృష్ణన్
- ఒక రైతు విజయాన్ని ఉదాహరణగా చూపుతూ తన అనుభవాన్ని పంచుకున్న వైనం

**ఏలూరు ఆగస్టు 24 ,(రిపబ్లిక్ న్యూస్):**
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఒక నిజమైన జాతీయవాది అని, అదే సమయంలో రాష్ట్ర అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తారని భారత ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ కొనియాడారు. ఆయన జాతీయవాదం రాష్ట్ర ప్రగతికి ఏమాత్రం అడ్డురాదని, ఇదే ఆయనలోని గొప్పతనమని ప్రశంసించారు**మిగతా 2లో...**

# కారుమూరికి 14 రోజుల రిమాండ్..

- చంచల్‌గూడ జైలుకు తరలింపు
- మద్యం రవాణా కేసులో కారుమూరికి జ్యుడిషియల్ కస్టడీ
- 14 రోజుల రిమాండ్ విధించిన నాంపల్లి కోర్టు
- హైదరాబాద్‌లోని చంచల్‌గూడ జైలుకు తరలింపు
- మద్యం రవాణా కేసులో ఈడీ అదుపులోకి తీసుకున్న వైనం
- ఆదివారం రాత్రి అరెస్ట్, సోమవారం కోర్టులో హాజరు



**హైదరాబాద్ ఆగస్టు 24 ,(రిపబ్లిక్ న్యూస్):**
గత ప్రభుత్వ మద్యం విధానంలో అక్రమాలపై దర్యాప్తు ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి, వైసీపీ నేత కారుమూరి నాగేశ్వరరావుకు నాంపల్లి కోర్టు 14 రోజుల జ్యుడిషియల్ రిమాండ్ విధించింది. కోర్టు ఆదేశాల మేరకు సోమవారం ఉదయం**మిగతా 2లో...**

# తెలంగాణ ప్రజలను కేంద్రం అవమానించింది

- అమెరికా పర్యటనకు అనుమతిపై రేవంత్ తీవ్ర ఆగ్రహం
- ఇది ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధమని వ్యాఖ్య
- విదేశాల్లో స్పందిస్తే దేశద్రోహి అనేవారని వెల్లడి
- అమెరికాకు తెలంగాణ అధికారులను పంపినట్లు ప్రకటన
- ఆక్స్‌ఫర్డ్‌తో తెలంగాణ ఒప్పందం చేసుకోనుందని వెల్లడి




**హైదరాబాద్ ఆగస్టు 24 ,(రిపబ్లిక్ న్యూస్):**
అమెరికా పర్యటనకు కేంద్రం అనుమతి నిరాకరించడంపై సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది తనకు జరిగిన అవమానం కాదని.. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలకు జరిగిన అవమానమని అన్నారు. కేంద్రం తీరు ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధంగా ఉందని విమర్శించారు. బ్రిటన్ పర్యటన ముగించుకుని హైదరాబాద్‌కు వచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడారు.**మిగతా 2లో...**

# ఫేక్ సమాచారాన్ని వ్యాప్తి చేస్తే కఠిన సైబర్ చర్యలు

- ఏపీలో స్థానిక ఎన్నికలంటూ ప్రచారం.. ఎస్ఈసీ హెచ్చరిక
- సోషల్ మీడియాలో ప్రచారమవుతున్న స్థానిక ఎన్నికల షెడ్యూల్ ఫేక్ అని వెల్లడి
- అధికారిక ప్రకటనలను మాత్రమే నమ్మాలని ప్రజలకు ఎన్నికల సంఘం సూచన
- 100 పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నాహాలు ప్రారంభం
- కొత్తగా 33.33 శాతం బీసీ రిజర్వేషన్ల ప్రతిపాదన



**అమరావతి ఆగస్టు 24 ,(రిపబ్లిక్ న్యూస్):**
ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ అంటూ సోషల్ మీడియా, వాట్సాప్‌లలో విస్తృతంగా ప్రచారమవుతున్న సమాచారం పూర్తిగా అవాస్తవమని, నకిలీదని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ (ఎస్ఈసీ) అనిల్ చంద్ర పునేఠా స్పష్టం చేశారు. ఈ ఫేక్ షెడ్యూల్‌ను ప్రజలు నమ్మవద్దని, ఇతరులకు ఫార్వార్డ్ చేయవద్దని విజ్ఞప్తి చేశారు. ఇలాంటి తప్పుడు వార్తలను వ్యాప్తి చేసే వారిపై కఠినమైన సైబర్ చట్టాల కింద చర్యలు తీసుకుంటామని **మిగతా 2లో...**




# ఫీజు బకాయిల రగడ..

- హైదరాబాద్‌లో బీజేపీ నేత రాంచందర్ రావు 48 గంటల దీక్ష
- రూ. 15,000 కోట్ల బకాయిలతో 40 లక్షల విద్యార్థులకు నష్టమని ఆరోపణ
- రాంచందర్ రావుది రాజకీయ డ్రామా అని కొట్టిపారేసిన మంత్రి పొన్నం

# తెలంగాణలో నేడు పాలిటెక్నిక్ కాలేజీల బంద్

- జీవో 97ను వ్యతిరేకిస్తూ ఏబీవీపీ ఆందోళన
- రాష్ట్రవ్యాప్తంగా పాలిటెక్నిక్ కాలేజీల బంద్‌కు పిలుపు
- జీవోను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్




**ఆగస్టు 24 ,(రిపబ్లిక్ న్యూస్):**
తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 97పై అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) తీవ్ర నిరసన వ్యక్తం చేసింది. ఈ జీవోను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ, నేడు (మంగళవారం) రాష్ట్రవ్యాప్త పాలిటెక్నిక్ కళాశాలల బంద్‌కు పిలుపునిచ్చింది. పాలిటెక్నిక్ కళాశాలలను **మిగతా 2లో...**

# పవన్ కళ్యాణ్ చొరవతో తీరుతున్న పులివెందుల దాహార్తి

- పులివెందుల తాగునీటి పథకానికి పునరుజ్జీవం
- జల్ జీవన్ మిషన్, అమరజీవి జలధారల కింద సుమారు రూ. 280 కోట్ల కేటాయింపులు
- ‹96 శాతం ఓవరాల్ ప్రాజెక్టు పనులు.. 99 శాతం పైప్‌లైన్ నిర్మాణం పూర్తి
- తుది అంకానికి నీటి శుద్ధి ప్లాంట్ పనులు
- పులివెందుల పట్టణం, గ్రామీణం, సింహాద్రిపురం మండలాల్లో 100 శాతం పూర్తయిన పనులు
- లింగాల మండల పరిధిలో 24 ఆవాసాలకు తాగునీటి సరఫరా



# కొత్త రకం పాప్ కార్న్ హైబ్రిడ్ సీడ్

**మొదటిపేజీ తరువాయి**

ఏలూరు జిల్లా ముసునూరులో జరిగిన నాన్-జీఎంఓ హై ఎక్స్‌పాన్షన్ పాప్‌కార్న్ హైబ్రిడ్ విత్తన ఆవిష్కరణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ చంద్రబాబు పాలనా దక్షతపై ప్రశంసల జల్లు కురిపించారు. ముసునూరు గ్రామాన్ని ఒక విజయగాథగా తీర్చిదిద్దినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం తనకు వ్యక్తిగతంగా ఎంతో ప్రత్యేకమైందని, ఎందుకంటే ఇది భారతీయ రైతుల పురోగతికి సంబంధించినదని ఉపరాష్ట్రపతి అన్నారు. తన ప్రసంగంలో ఒక ఆసక్తికరమైన అనుభవాన్ని పంచుకున్నారు. "రెండు నెలల క్రితం 'దినమలర్' అనే తమిళ పత్రికలో మొక్కజొన్న పరిశ్రమలో పారిశ్రామికవేత్త పట్టాభి రామారావు సాధించిన అసాధారణ విజయాల గురించి చదివాను. ఒకే ఒక్క వ్యవసాయ ఉత్పత్తిని ప్రపంచ స్థాయికి తీసుకెళ్లిన ఆయన స్ఫూర్తిదాయక ప్రస్థానం నన్ను ఎంతగానో ఆకట్టుకుంది. వెంటనే ఆయనకు అభినందనలు తెలుపుతూ ఒక లేఖ రాశాను" అని వివరించారు. ఆ తర్వాత పట్టాభి రామారావు తనను కలిసి



పాప్‌కార్న్‌ను బహుకరించారని గుర్తుచేసుకున్నారు.
ఈ ఘటన తర్వాత జరిగిన ఒక యాదృచ్ఛిక సంఘటనను ఉపరాష్ట్రపతి సభతో పంచుకున్నారు. కొద్దిరోజులకే ఉపరాష్ట్రపతి భవన్‌లో కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌తో సమావేశం జరిగిందని, ఆ సమావేశంలో పట్టాభి ఇచ్చిన పాప్‌కార్న్‌ను అందరికీ అందించానని తెలిపారు. ఒక భారతీయ రైతు వ్యవస్థాపక శక్తిని, ఆయన పండించిన ఉత్పత్తి సత్తాను చాటిచెప్పడానికే ఈ ఉదాహరణను చెబుతున్నానని రాధాకృష్ణన్ అన్నారు.
రైతులే ఈ దేశానికి వెన్నెముక అని ఆయన పునరుద్ఘాటించారు. జీడీపీ, అభివృద్ధి గురించి మనం మాట్లాడక ముందే తరతరాలుగా ఈ నాగరికతకు అన్నం పెట్టింది రైతేనని అన్నారు. "మన పండుగలు, పంచాంగాలు, కాలగమన భావన సైతం విత్తనం వేయడం నుంచి పంట కోయడం వరకు సాగిన వ్యవసాయ చక్రం ఆధారంగానే రూపుదిద్దుకున్నాయి. జనవరి 14న దేశమంతటా ఆంధ్రప్రదేశ్‌లో మకర సంక్రాంతి, పంజాబ్‌లో లోహ్రీ, తమిళనాడులో పొంగల్, అసోంలో బిహు అంటూ పంటల పండుగను జరుపుకుంటాం. ఇంతటి వైవిధ్యభరితమైన మన దేశాన్ని వ్యవసాయం ఏకం చేస్తోంది" అని ఆయన వివరించారు. ప్రస్తుత ధరల ప్రకారం దేశ స్థూల విలువ జోడింపులో వ్యవసాయం, అనుబంధ రంగాల వాటా దాదాపు ఐదో వంతు ఉందని గుర్తుచేశారు.
ఈ కార్యక్రమంలో ఏపీ గవర్నర్ సయ్యద్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబు, వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, ఐటీ, విద్య శాఖ మంత్రి నారా లోకేశ్, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, కోర్టెవా పాప్‌కార్న్‌కా ఎండీ ఎస్వీబీ పట్టాభి రామారావు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపరాష్ట్రపతి, ముఖ్యమంత్రి కలిసి కొత్త వంగడాన్ని ఆవిష్కరించి, పలువురు రైతులను సత్కరించారు.

# ఫుడ్ ప్రాసెసింగ్‌తో పంటలకు విలువ

**మొదటిపేజీ తరువాయి**

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో చంద్రబాబు మాట్లాడుతూ.. "రైతులపై ఉన్న ప్రేమతో ఉపరాష్ట్రపతి ఏలూరు జిల్లాకు వచ్చి జన్యుమార్పిడి చేయని మొక్కజొన్న విత్తనాలను ఆవిష్కరించారు. గార్మే పాప్ కార్న్ సంస్థ మన దేశీయ నేలపైనే రైతులతో కలిసి నాన్-జీఎంఓ విత్తనాలను ఉత్పత్తి చేయడం అభినందనీయం. నూజివీడు గడ్డపై పండిన ఈ పాప్‌కార్న్ దేశవిదేశాలకు ఎగుమతి కావడం గర్వకారణం" అని అన్నారు. 17,500 మంది రైతులతో 40 వేల ఎకరాల్లో ఈ పంటను సాగు చేస్తూ, దేశీయ పాప్‌కార్న్ ఉత్పత్తిలో 70 శాతం వాటాను కలిగి ఉండటంపై గార్మే సంస్థను ఆయన ప్రశంసించారు. ఇప్పటివరకు పాప్‌కార్న్ కోసం బ్రెజిల్ వంటి దేశాలపై ఆధారపడ్డామని, ఇకపై ఆ సంపద మన దేశంలోనే ఉంటుందని తెలిపారు.

**గ్లోబల్ బ్రాండ్లుగా మన ఉత్పత్తులు**

"ఆంధ్రా పాప్‌కార్న్, అరకు కాఫీ, కోస్తా కోకో వంటివి ప్రపంచ ప్రసిద్ధి చెందిన బ్రాండ్లుగా మారాలి. రైల్వే స్టేషన్లలోనూ వీటి కౌంటర్లు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటాం. కొండపల్లి కొయ్యబొమ్మల వంటి స్వదేశీ ఉత్పత్తులు ప్రపంచ మార్కెట్లకు చేరాలి. కేంద్ర, రాష్ట్రాల్లోని ఎన్డీఏ ప్రభుత్వాలు వ్యవసాయాన్ని ఆర్థిక శక్తిగా, రైతులను పారిశ్రామికవేత్తలుగా చూస్తున్నాయి. పసుపు, మిరప, ఆక్వా ఉత్పత్తులకు విలువ జోడించి ఎగుమతి చేయడమే మా లక్ష్యం" అని చంద్రబాబు వివరించారు. ప్రస్తుతం రాష్ట్రంలో కేవలం 10 శాతం ఉత్పత్తులు మాత్రమే ప్రాసెస్ అవుతున్నాయని, ఈ శాతాన్ని పెంచడం ద్వారా అధిక సంపదను ఆర్జించవచ్చని అన్నారు. ప్రతి కుటుంబం నుంచి ఒక పారిశ్రామికవేత్త రావాలని, ముఖ్యంగా యువత ఈ రంగంపై దృష్టి సారించాలని పిలుపునిచ్చారు.

**రాష్ట్ర సమగ్రాభివృద్ధికి జల భద్రతే కీలకం**

రాష్ట్ర అభివృద్ధి ప్రణాళికల గురించి వివరిస్తూ.. "రాయలసీమను ఉద్యాన పంటల హబ్‌గా మార్చేందుకు కార్యాచరణ సిద్ధం చేశాం. ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో రూ.1 లక్ష కోట్ల పెట్టుబడులతో సీమను అభివృద్ధి చేస్తాం. రూ.35 వేల కోట్లతో 36 సాగునీటి ప్రాజెక్టులను ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేస్తాం" అని చంద్రబాబు హామీ ఇచ్చారు.
ఈ నెలాఖరులో వెలిగొండ ప్రాజెక్టును ప్రారంభించి ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాలకు నీరందిస్తామన్నారు. ఈ ఏడాది ఎల్ నినో ప్రభావం ఉన్నప్పటికీ గోదావరి నీటిని కృష్ణా డెల్టాకు తరలించి పంటలను కాపాడామని గుర్తుచేశారు. చింతలపూడి ప్రాజెక్టు పూర్తయితే ఈ ప్రాంత భవిష్యత్తు మారుతుందని ధీమా వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా నదుల అనుసంధానం జరగాలన్నది ఎన్డీఏ ప్రభుత్వ ఆలోచన అని ముఖ్యమంత్రి తెలిపారు. "గోదావరి-కృష్ణా, తుంగభద్ర, పెన్నా-కావేరీ నదుల అనుసంధానంతో 4 రాష్ట్రాల్లో నీటి సమస్యలు తీరతాయి. గంగ, మహానది, గోదావరి నదులను కూడా కలిపితే వేల టీఎంసీల నీటిని సద్వినియోగం చేసుకోవచ్చు. నీటి భద్రత సాధిస్తే దేశాభివృద్ధి అన్‌స్టాపబుల్" అని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు నారా లోకేష్, కె. అచ్చెన్నాయుడు, కొలుసు పార్థసారథి, పలువురు ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ చొరవతో తీరుతున్న పులివెందుల దాహార్తి

**కడప ఆగస్టు 24 ,(రిపబ్లిక్ న్యూస్):**

జల్ జీవన్ మిషన్-అమరజీవి జలధార కింద రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన తాగునీటి ప్రాజెక్టులను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పారదర్శకంగా, రాజకీయాలకు అతీతంగా ముందుకు తీసుకువెళ్తున్నారు. గత ప్రభుత్వంలో ప్రారంభించి నిర్లక్ష్యం చేసిన పథకాలకు సైతం ప్రత్యేక ప్రాధాన్యమిచ్చి ముందుకు తీసుకువెళు _న్నారు. వైఎస్సార్ కడప జిల్లా, పులివెందుల నియోజకవర్గంతోపాటు పరిసర ప్రాంతాల ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా చేపట్టిన మెగా వాటర్ గ్రిడ్ పథకం నిర్మాణ పనులు త్వరతగతిన పూర్తి చేసేందుకు పవన్ కళ్యాణ్ ప్రత్యేక శ్రద్ధతో చర్యలు చేపట్టారు. గత ప్రభుత్వ హయాంలో నిలిచిపోయిన పనులను తిరిగి గాడిలో పెట్టి వేగవంతంగా పూర్తి చేసేలా నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. దాదాపు రూ. 426 కోట్ల విలువైన 96 శాతం పనులు పూర్తి చేసి నిబద్ధత చాటుకున్నారు.
ఏడు మండలాల పరిధిలో ఐదున్నర లక్షల మంది ప్రజల దాహార్తి తీర్చే లక్ష్యంతో రూ. 480 కోట్ల అంచనా వ్యయంతో జల్ జీవన్ మిషన్ కింద ప్రారంభమైన పులివెందుల మెగా వాటర్ గ్రిడ్ పథకం పనులు గత ప్రభుత్వ హయాంలో తీవ్ర నిర్లక్ష్యానికి గురయ్యాయి. కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు సమృద్ధిగా ఉన్నప్పటికీ పనులను ముందుకు తీసుకువెళ్లే అంశంలో శ్రద్ధ



చూపలేదు. చేపట్టిన పనుల్లో కడా నాణ్యత లేదు. కటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే జల్ జీవన్ మిషన్ పనుల మీద జరిగిన తొలి సమీక్షలోనే పవన్ కళ్యాణ్ గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన పథకాలను సైతం ప్రాధాన్య క్రమంలో ముందుకు తీసుకువెళ్లాలని అధికారులకు సూచించారు. 2024లో కటమి ప్రభుత్వం అధికారం చేపట్టేనాటికి జల్ జీవన్ మిషన్ గడువు కడా పూర్తి కావడంతో, కేంద్రం వద్ద ఉన్న మిగులు నిధులు ఖర్చు చేసేందుకు వీలు లేకుండా పోయింది. ఉప ముఖ్యమంత్రివర్యులు, కటమి నాయకులు చేసిన ప్రయత్నాల ఫలంగా జల్ జీవన్ మిషన్‌ను మరో 4 ఏళ్ల పాటు పొడిగించేందుకు కేంద్రం అంగీకారం తెలపడంతో పులివెందుల మెగా తాగునీటి సరఫరా పథకం తిరిగి ఊపిరి పోసుకుంది.
అప్పటి నుంచి పవన్ కళ్యాణ్ గారి ప్రత్యేక చొరవతో దాదాపు రూ. 280 కోట్లు ఒక్క పులివెందుల పథకానికే కేటాయించి వేగంగా పనులు చేపట్టారు. గత ప్రభుత్వ హయాంలో అరకొర పైప్‌లైన్లు వేయడం మినహా పెద్దగా పనులేమీ పూర్తి కాలేదు. కటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత 96 శాతం పనులు పూర్తి చేశారు. అందులో పులివెందుల, సింహాద్రిపురం మండలాలకు ఇప్పటికే ఈ పథకం ద్వారా తాగునీరు అందుతోంది. పులివెందుల పట్టణానికి సంబంధించిన పనులు కడా 100 శాతం పూర్తయ్యాయి. లింగాల మండలం పరిధిలో 27 ఆవాసాలకు గాను 24 ఆవాసాలకు త్వరలో తాగునీరు అందుతోంది. వాటర్ గ్రిడ్ ప్రాజెక్టులో కీలకమైన ఇంటేక్ వెల్ పునరుద్ధరణ పనులు పూర్తి కాగా, 65 మిలియన్ లీటర్ల నీటి శుద్ధి ప్లాంట్లు కడా అందుబాటులోకి వచ్చాయి. 1,111 కిలోమీటర్ల పైప్‌లైన్‌కు గాను 1,106 కిలోమీటర్ల నిర్మాణం పూర్తయ్యింది. ఓవర్‌హెడ్ ట్యాంకులు, గ్రౌండ్ లెవల్ రిజర్వాయర్ల నిర్మాణం కడా దాదాపు తుది దశకు చేరింది. కటమి ప్రభుత్వం తాగు నీరు వంటి ప్రజల ప్రాథమిక అవసరాలు తీర్చేందుకు రాజకీయాలకు అతీతంగా ముందుకు వెళ్లాలని పవన్ కళ్యాణ్ చేసిన నిర్దేశం మేరకు పులివెందుల మెగా వాటర్ గ్రిడ్ పనులను గ్రామీణ తాగునీటి సరఫరా విభాగం అధికారులు వేగంగా ముందుకు తీసుకువెళ్తున్నారు.

# తెలంగాణ ప్రజలను కేంద్రం అవమానించింది

**మొదటిపేజీ తరువాయి**

టీబీజేపీ ఎంపీలు గుజరాత్‌ను సపోర్ట్ చేస్తున్నారా? టీబీజేపీ ఎంపీలకు తెలంగాణ అభివృద్ధి అవసరం లేదా? అని ప్రశ్నించారు. 'నా పర్యటనను అడ్డుకోవడమంటే.. తెలంగాణ అభివృద్ధిని అడ్డుకోవడమే. నా పర్యటనను అడ్డుకోవడం తెలంగాణపై వివక్ష చూపించడమే. నా పర్యటనను అడ్డుకున్నారు.. మా లక్ష్యాలను అడ్డుకోలేరు. నాది చాటుమాటు పర్యటన కాదు.. అధికారిక పర్యటన. విదేశాల్లో ఉండగా స్పందిస్తే.. దేశద్రోహి అనేవారు. అందుకే ఇక్కడికి వచ్చి కేంద్రం వైఖరిపై మాట్లాడుతున్నా. ఏ విదేశీ పర్యటన అయినా భారత ఎంబసీ పర్యవేక్షిస్తుంది. మా పర్యటన వివరాలను వారే కేంద్రానికి తెలియజేస్తారు. ఇందులో రహస్యం ఏముంది' అని ప్రశ్నించారు. కేంద్రానికి తెలంగాణ అంటే చులకన, చిన్నచూపు అంటూ రేవంత్ వ్యాఖ్యానించారు. తన పర్యటనను అడ్డుకోవడం పూర్తిగా వివక్షే అని అన్నారు. ఈ అంశాన్ని రాహుల్, ఖర్గే పార్లమెంట్‌లో ప్రస్తావిస్తారని తెలిపారు. విదేశాంగశాఖ అధికారి బీజేపీలో చేరడం మంచిదని హితవుపలికారు. కాంగ్రెస్ సీఎంననే తన పర్యటనను అడ్డుకున్నారని ఆరోపించారు. మెట్రో సహా చాలా అంశాల్లో కేంద్రం సహకరించట్లేదన్నారు. సబ్ కా





సాత్, సబ్ కా వికాస్ అంటే ఇదేనా అని ప్రశ్నించారు. మోదీకి బీజేపీ పాలిత రాష్ట్రాలు తప్ప.. ఇతర ప్రాంతాల అభివృద్ధి అవసరం లేదన్నారు. కేంద్రం వివక్షను సహించేది లేదని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. కేంద్రం నన్ను అడ్డుకున్నా. నా లక్ష్యాన్ని అడ్డుకోలేదన్నారు. డిసెంబర్‌లో ఫ్యూచర్ సిటీలో పెట్టుబడుల సదస్సు నిర్వహిస్తాం. హైదరాబాద్‌లో పెట్టుబడులకు గల అవకాశాలను వివరిస్తాం. తెలంగాణ అభివృద్ధిని అడ్డుకోవాలని గుజరాత్ నాయకత్వం కుట్ర చేస్తోంది. మన రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా అడ్డుకోవడమే వారి లక్ష్యం. తెలంగాణపై గుజరాత్ ఆధిపత్యాన్ని అందరూ ఖండించాలి. ప్రధాని మోదీ గుజరాత్‌కు బ్రాండ్ అంబాసిడర్ మాదిరిగా వ్యవహరిస్తున్నారు. భారత్‌కు వచ్చే పెట్టుబడులన్నీ గుజరాత్‌కు రావాలని మోదీ చూస్తున్నారు. తెలంగాణ సీఎం పర్యటనను అడ్డుకోవడం గురించి పార్లమెంటులో లేవనెత్తుతాం. దీన్ని వదిలిపెట్టేది లేదు. మమ్దానీ న్యూయార్క్ ప్రజలు ఎన్నుకున్న మేయర్. ఆయనేమీ అసాంఘిక శక్తికాదు కదా అని అన్నారు. నరేంద్ర మోదీ ప్రధానిగా పాక్ వెళ్లి ఆయన మిత్రుడితో కలిసి బిర్యానీ తిని రాలేదా? మేం మాత్రం పెట్టుబడుల కోసం అమెరికా వెళ్లకూడదా? మోదీ ప్రధాని అయ్యాక ప్రజాస్వామ్యం సన్నగిల్లింది. నిరంకుశత్వం పెరిగింది. మోదీ వైఖరి ప్రజాస్వామ్య స్ఫూర్తికి విఘాతం.. ఆయన వైఖరితో కేంద్ర, రాష్ట్ర సంబంధాలు దెబ్బతింటున్నాయి. బీఆర్ఎస్ నేతలు హరీశ్, కేటీఆర్, కవిత పిల్లలు విదేశాల్లో చదువుకుంటున్నారు. వారికి అమెరికా పర్యటనలకు అనుమతులు వస్తున్నాయి. సీఎంగా నా పర్యటనకు మాత్రం అనుమతి ఇవ్వడంలేదు. నేనూ హార్వర్డ్ యూనివర్సిటీలో చదివాను. ఒప్పందాల విషయంలో అమెరికా నుంచి నాకు ఆహ్వానం ఉందన్నారు. ఈ ప్రెస్‌మీట్‌లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## కారుమూరికి 14 రోజుల రిమాండ్..

**మొదటిపేజీ తరువాయి**

ఆయన్ను హైదరాబాద్‌లోని చంచల్‌గూడ జైలుకు తరలించారు. గత ప్రభుత్వ హయాంలో మద్యం రవాణా విధానంలో చోటుచేసుకున్న అక్రమాలకు సంబంధించిన కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులు ఆయన్ను అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే.
మద్యం రవాణా కేసులో విచారణ నిమిత్తం కారుమూరి నాగేశ్వరరావును ఈడీ అధికారులు అదుపులోకి తీసుకుని ప్రశ్నించారు. విచారణ అనంతరం ఆదివారం రాత్రి ఆయన్ను అరెస్ట్ చేశారు. అరెస్టుకు ముందు ఆయనకు వైద్య పరీక్షలు నిర్వహించి, ఆ తర్వాత ఈడీ కార్యాలయానికి తరలించారు. సోమవారం ఉదయం కోర్టులో హాజరుపరిచారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయస్థానం, కారుమూరికి 14 రోజుల జ్యుడిషియల్ కస్టడీ విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.
కోర్టు ఉత్తర్వుల అనంతరం, పోలీసులు కారుమూరి నాగేశ్వరరావును చంచల్‌గూడ సెంట్రల్ జైలుకు తరలించారు. గత ఏపీ ప్రభుత్వ హయాంలో జరిగిన మద్యం వ్యాపార కార్యకలాపాల్లో జరిగిన అవకతవకలపై ఈడీ దర్యాప్తు కొనసాగిస్తోంది. ఈ కేసులో కారుమూరి నాగేశ్వరరావును నిందితుడిగా పేర్కొన్నారు. ఆయన రిమాండ్‌తో ఈ కేసు విచారణలో కీలక పరిణామం చోటుచేసుకుంది.

## ఫేక్ సమాచారాన్ని వ్యాప్తి చేస్తే కఠిన సైబర్ చర్యలు

**మొదటిపేజీ తరువాయి**

సోమవారం ఒక ప్రకటనలో తీవ్రంగా హెచ్చరించారు.
ఎన్నికల కమిషన్ అధికారిక చిహ్నాలు, లోగోలను దుర్వినియోగం చేసి కొందరు ఉద్దేశపూర్వకంగా ఈ నకిలీ షెడ్యూల్‌ను సృష్టించి ప్రచారం చేస్తున్నారని పునేఠా తెలిపారు. ఈ షెడ్యూల్‌పై స్పష్టత కోరుతూ తమ కార్యాలయానికి అనేక ఫోన్ కాల్స్ వస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. ఎన్నికలకు సంబంధించిన ఎలాంటి సమాచారమైనా అధికారిక పత్రికా ప్రకటనల ద్వారా లేదా మీడియా సమావేశాల ద్వారా మాత్రమే వెల్లడిస్తామని, ప్రజలు అనధికారిక వార్తలను ఏమాత్రం పట్టించుకోవద్దని సూచించారు. ఖచ్చితమైన సమాచారం కోసం ఎస్ఈసీ అధికారిక వెబ్‌సైట్‌ను మాత్రమే సంప్రదించాలని కోరారు.
మరోవైపు, రాష్ట్రంలో పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం ఆగస్టు 19న జీవో జారీ చేసిన నేపథ్యంలో ఎన్నికల సంఘం సన్నాహాలు ప్రారంభించింది. రాష్ట్రవ్యాప్తంగా 100 మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, నగర పంచాయతీలలో ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ ఎన్నికల్లో బీసీలకు 33.33 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ప్రభుత్వం ప్రతిపాదించింది. అయితే, న్యాయస్థానాల్లో కేసులు పెండింగ్‌లో ఉండటం వల్ల మరో 23 మున్సిపాలిటీలలో ఎన్నికల ప్రక్రియ నిలిచిపోయింది. త్వరలోనే అధికారికంగా షెడ్యూల్ విడుదల చేస్తామని, అప్పటివరకు వదంతులను నమ్మవద్దని అధికారులు స్పష్టం చేశారు.

## తెలంగాణలో నేడు పాలిటెక్నిక్ కాలేజీల బంద్

**మొదటిపేజీ తరువాయి**

యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీకి అనుసంధానిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవో 97ను ఏబీవీపీ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలను బలోపేతం చేయాల్సింది పోయి, ఈ నిర్ణయం ద్వారా వాటిని ప్రైవేటీకరించే కుట్ర జరుగుతోందని ఆరోపించింది.
ఈ నూతన విధానం వల్ల పాలిటెక్నిక్ విద్యార్థులు బీటెక్‌లో లాటరల్ ఎంట్రీ ద్వారా ప్రవేశం పొందే అవకాశాన్ని కోల్పోయే ప్రమాదం ఉందని విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తమ భవిష్యత్తును అంధకారంలోకి నెట్టే ఈ జీవోను ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిర్ణయానికి నిరసనగా రేపు చేపట్టనున్న బంద్‌ను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఏబీవీపీ విద్యార్థులకు పిలుపునిచ్చింది.

## ఫీజు బకాయిల రగడ..

**హైదరాబాద్‌లో బీజేపీ నేత రాంచందర్ రావు 48 గంటల దీక్ష**

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు సోమవారం హైదరాబాద్‌లో 48 గంటల నిరాహార దీక్షను ప్రారంభించారు. దాదాపు రూ.15,000 కోట్ల బకాయిలు పేరుకుపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా సుమారు 40 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలో పడిందని ఆయన ఆరోపించారు.
ఈ సందర్భంగా రాంచందర్ రావు మాట్లాడుతూ, ప్రభుత్వం బకాయిలు చెల్లించకపోవడం వల్ల కళాశాల యాజమాన్యాలు విద్యార్థుల సర్టిఫికెట్లను నిలిపివేస్తున్నాయని, తద్వారా వారు ఉన్నత విద్యకు, ఉద్యోగ అవకాశాలకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందని, ఇదే విద్యార్థులు త్వరలో ప్రభుత్వాన్ని గద్దె దించుతారని ఆయన హెచ్చరించారు. విద్యార్థులపై రాహుల్ గాంధీకి నిజంగా చిత్తశుద్ధి ఉంటే, తెలంగాణకు వచ్చి బకాయిలు విడుదల కోసం చొరవ చూపాలని సవాల్ విసిరారు.

**రాజకీయ ఉనికిని కాపాడుకోవడానికే ఈ డ్రామా: పొన్నం ప్రభాకర్**

రాంచందర్ రావు దీక్షపై రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్రంగా స్పందించారు. తన రాజకీయ ఉనికిని కాపాడుకోవడానికే రాంచందర్ రావు ఈ తరహా డ్రామాలు ఆడుతున్నారని ఆయన విమర్శించారు. చేతనైతే కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు తీసుకురావాలని సవాల్ చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పేరుకుపోయిన బకాయిలను సైతం తమ ప్రభుత్వం ప్రస్తుతం చెల్లిస్తోందని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.
ప్రస్తుత విద్యా సంవత్సరం నుంచే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులకు బ్యాంకుల ద్వారా అడ్వాన్స్‌గా ఫీజు రీయింబర్స్‌మెంట్ సదుపాయాన్ని కల్పిస్తామని పొన్నం ప్రభాకర్ ప్రకటించారు. అలాగే, సంక్షేమ హాస్టళ్లకు గ్రీన్ ఛానల్ ద్వారా నిధులను విడుదల చేస్తామని తెలిపారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఎక్కడైనా ఇటువంటి ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం అమలవుతోందా అని ఆయన ప్రశ్నించారు.

## ఏఈ నూకరాజు కుటుంబం ఆత్మహత్య కేసు.. సాదిక్ ఖాన్‌కు రిమాండ్

**కాకినాడ ఆగస్టు 24 ,(రిపబ్లిక్ న్యూస్):**

రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర సంచలనం సృష్టించిన కాకినాడ ఏఈ నూకరాజు కుటుంబం ఆత్మహత్య కేసులో ప్రధాన నిందితుడు సాదిక్ ఖాన్‌కు కోర్టు 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించింది. ఘటన జరిగిన నాటి నుంచి తప్పించుకు తిరుగుతున్న అతడిని ఉత్తరప్రదేశ్‌లోని మీరట్‌లో అరెస్ట్ చేసిన పోలీసులు, సోమవారం కాకినాడకు తీసుకొచ్చి కోర్టులో హాజరుపరిచారు. సాదిక్ ఖాన్ వేధింపుల కారణంగానే నూకరాజు కుటుంబం బలవన్మరణానికి



పాల్పడిందని కాకినాడ ఎస్పీ బిందుమాధవ్ మీడియా సమావేశంలో స్పష్టం చేశారు.కేసు దర్యాప్తు వివరాలను ఎస్పీ వెల్లడిస్తూ.. రెండు ఆత్మహత్య లేఖలు ఈ కేసులో కీలక ఆధారాలుగా నిలిచాయని తెలిపారు. నూకరాజు రాసిన లేఖతో పాటు, ఆయన కుమార్తె సౌజన్య స్కూటీలో లభించిన మరో లేఖలోనూ సాదిక్ ఖాన్ పేరు స్పష్టంగా ఉందని చెప్పారు. అతని వేధింపులు భరించలేకే ఈ తీవ్ర నిర్ణయం తీసుకుంటున్నట్లు వారు పేర్కొన్నారని, ఈ ఆధారాలతోనే దర్యాప్తును ముమ్మరం చేశామని వివరించారు. సోషల్ మీడియాలో ప్రచారంలో ఉన్న ఇతర లేఖల గురించి తాము ఇప్పుడేమీ చెప్పలేమని, పక్కా ఆధారాలతోనే ఛార్జ్‌షీట్ దాఖలు చేస్తామని స్పష్టం చేశారు.
ఘటన అనంతరం సాదిక్ తన ఫోన్లను స్విచాఫ్ చేసి పోలీసులకు చిక్కకుండా తప్పించుకునే ప్రయత్నం చేశాడు. అతడిని పట్టుకునేందుకు 10 ప్రత్యేక పోలీస్ బృందాలను ఏర్పాటు చేసి, ఐదు రాష్ట్రాల్లో ముమ్మరంగా గాలించారు. చివరకు మీరట్‌లో అతడిని అదుపులోకి తీసుకున్నారు. అరెస్ట్ అనంతరం సర్పవరం పోలీస్ స్టేషన్‌లో ఏఎస్పీ, ఐదుగురు సీఐలతో కూడిన బృందం సాదిక్‌ను విచారించింది. వైద్య పరీక్షల అనంతరం కోర్టులో ప్రవేశపెట్టగా, న్యాయమూర్తి 14 రోజుల రిమాండ్ విధించడంతో అతడిని కాకినాడ సబ్ జైలుకు తరలించారు.మరిన్ని వివరాలు రాబట్టేందుకు మంగళవారం కస్టడీ పిటిషన్ దాఖలు చేస్తామని, కస్టడీ విచారణలో మరిన్ని కీలక అంశాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని ఎస్పీ తెలిపారు. సాదిక్ నిర్వహిస్తున్న షూటింగ్ అకాడమీపైనా పూర్తిస్థాయిలో విచారణ జరుపుతామని అన్నారు. ఈ సందర్భంగా ప్రజలకు కీలక సూచన చేసిన ఎస్పీ.. వేధింపులు ఎదురైనప్పుడు ప్రాణాలు తీసుకునే బదులు ధైర్యంగా పోలీసులను ఆశ్రయించాలని కోరారు. ఫిర్యాదుదారుల వివరాలు గోప్యంగా ఉంచి, వారికి పూర్తి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కేసులో నూకరాజు కుటుంబం ముందుగా ఎలాంటి ఫిర్యాదు చేయలేదని ఆయన పేర్కొనడం గమనార్హం.

# కాంట్రాక్ట్ స్టాఫ్ నర్సులను రెగ్యులర్ చేయాలి









## మెడికల్ అండ్ హెల్త్ కాంట్రాక్ట్ జేఏసీ డిమాండ్

**అనంతపురం సంక్షేమం, ఆగస్టు 24,(రిపబ్లిక్ న్యూస్):** కాంట్రాక్ట్ పద్ధతిలో విధులు నిర్వహిస్తున్న స్టాఫ్ నర్సులు, పారామెడికల్ సిబ్బందిని వెంటనే రెగ్యులర్ చేయాలని మెడికల్ అండ్ హెల్త్ కాంట్రాక్ట్ జేఏసీ డిమాండ్ చేసింది. తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జేఏసీ రాష్ట్ర నాయకత్వం ఇచ్చిన పిలుపు మేరకు సమ్మె నోటీసును సోమవారం జిల్లా కలెక్టర్‌కు అందజేశారు. మెడికల్ అండ్ హెల్త్ కాంట్రాక్ట్ జేఏసీ కన్వీనర్ పి.లావణ్య ఆధ్వర్యంలో, సీఐటీయూ అధ్యక్షుడు ఆర్.వి.నాయుడు అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది.

**ప్రభుత్వం నుంచి స్పష్టమైన హామీ రాకపోవడం బాధాకరం**

కాంట్రాక్ట్ ఉద్యోగులుగా ఏళ్ల తరబడి సేవలందిస్తున్నప్పటికీ ప్రభుత్వం తమను రెగ్యులర్ చేయకుండా కాలయాపన చేస్తోందని సిబ్బంది ఆవేదన వ్యక్తం చేశారు. ఇతర ప్రభుత్వ ఉద్యోగులకు అందుతున్న మాదిరిగా తమకు మెడికల్ లీవులు, గ్రాస్ శాలరీతో పాటు అన్ని సౌకర్యాలు కల్పించాలని కోరారు. తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఇప్పటికే పలుమార్లు ఆందోళనలు, ధర్నాలు నిర్వహించినప్పటికీ ప్రభుత్వం నుంచి స్పష్టమైన హామీ రాకపోవడం బాధాకరమన్నారు.రాష్ట్రవ్యాప్తంగా సుమారు 6 వేల మంది సిబ్బందితో ధర్నా నిర్వహించినా సమస్యలపై ప్రభుత్వం స్పందించలేదని తెలిపారు. శాసనసభలో ప్రజాప్రతినిధులు తమ సమస్యలపై గళం విప్పాలని కోరారు. ఎంపీలు, ఎమ్మెల్యేలకు తమ సమస్యలను పలుమార్లు వివరించినప్పటికీ పరిష్కారం మాత్రం లభించలేదని పేర్కొన్నారు.

**స్టాఫ్ నర్సులకు 15 ఏళ్లుగా బదిలీ అవకాశాలు లేవు**

కాంట్రాక్ట్ స్టాఫ్ నర్సులకు సుమారు 15 ఏళ్లుగా బదిలీ అవకాశాలు లేకపోవడంతో ఒకే ప్రాంతంలో విధులు నిర్వహించాల్సి వస్తోందని సిబ్బంది తెలిపారు. కుటుంబ పరిస్థితులు, పిల్లల చదువులు, వ్యక్తిగత అవసరాల దృష్ట్యా బదిలీ అవకాశం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఇతర ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగానే తమకు కూడా ట్రాన్స్‌ఫర్ ఆప్షన్ కల్పించాలని డిమాండ్ చేశారు.

**రూ.50 లక్షల ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలి**

కాంట్రాక్ట్ సిబ్బంది కుటుంబాలకు రూ.50 లక్షల వరకు ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. విధి నిర్వహణలో నిరంతరం ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న తమకు ఉద్యోగ భద్రతతో పాటు మెరుగైన వైద్య, సంక్షేమ సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. రెగ్యులరైజేషన్, బదిలీలు, మెడికల్ లీవులు, గ్రాస్ శాలరీ, కుటుంబ ఆరోగ్య బీమా వంటి ప్రధాన డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మెడికల్ అండ్ హెల్త్ కాంట్రాక్ట్ జేఏసీ కో-చైర్మన్ వెంకట్ నారాయణ, ఏపీజీసీఎన్ఏ అధ్యక్షురాలు కె.శ్రీదేవి, వర్కింగ్ ప్రెసిడెంట్ జి.ప్రశాంతి, ట్రెజరర్ అరుణజ్యోతి, వైస్ ప్రెసిడెంట్ వై.సుజిత, ఎర్రిస్వామి, జాయింట్ సెక్రటరీ శోభారాణి, సబ్ ట్రెజరర్ శ్యామలతో పాటు స్టాఫ్ నర్సులు, పారామెడికల్ సిబ్బంది శిరీష, అనిత, కెఫా, వెంకటేష్ నాయక్, శ్రీకాంత్‌రెడ్డి, అర్షియా, ధనలక్ష్మి, ప్రసన్న, కుసుమకుమారి, శాంతి, అంజలి తదితరులు పాల్గొన్నారు.

# పవన విద్యుత్‌తో గ్రామీణాభివృద్ధి

- గ్రామీణ కుటుంబాలకు ఆదాయ అవకాశాలు
- భూ యజమానులు ఆర్థిక వ్యవస్థలో భాగస్వాములు
- విద్యుత్ ప్రాజెక్టులతో గ్రామీణ ప్రాంతాలకు వెలుగులు
- ప్రాజెక్టులు ప్రత్యామ్నాయ ఆర్థిక కార్యకలాపాలకు దోహదం



**అనంతపురం ప్రతినిధి, ఆగస్టు 24,(రిపబ్లిక్ న్యూస్):** దక్షిణ ఆంధ్రప్రదేశ్‌లోని వర్షాభావ ప్రాంతాల్లో సహజ వనరైన గాలి గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు కొత్త అవకాశాల తలుపులు తెరుస్తోంది. గాలులు అధికంగా వీచే ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తున్న పవన విద్యుత్ టర్బైన్లు స్వచ్ఛమైన విద్యుత్ ఉత్పత్తికే పరిమితం కాకుండా స్థానిక రైతులు, భూ యజమానులు, యువత, చిన్న వ్యాపారులు, రవాణా రంగం, సేవా సంస్థలకు ఉపాధి, ఆదాయ అవకాశాలను కల్పించే వేదికలుగా మారుతున్నాయి. వర్షపాతం సక్రమంగా లేకపోవడం, నీటి ఎద్దడి, వాతావరణ పరిస్థితుల మార్పులతో వ్యవసాయం తరచూ ఒత్తిడికి గురవుతున్న రాయలసీమ ప్రాంతాల్లో పవన విద్యుత్ ప్రాజెక్టులు ప్రత్యామ్నాయ ఆర్థిక కార్యకలాపాలకు దోహదపడే అవకాశముంది. దేశంలో పవన విద్యుత్ రంగం వేగంగా విస్తరిస్తోంది.

**సాంకేతిక సేవల్లో శిక్షణ అందిస్తే స్థానికంగానే ఉపాధి**

2026 మార్చి నాటికి భారతదేశంలో పవన విద్యుత్ స్థాపిత సామర్థ్యం 56.09 గిగావాట్లకు చేరగా, 2025-26లోనే అదనంగా 6.05 గిగావాట్ల సామర్థ్యం చేరింది. ఆంధ్రప్రదేశ్ కూడా ఈ రంగంలో కీలకంగా నిలుస్తోంది. 2026 జూన్ 30 నాటికి రాష్ట్రంలో 4,461 మెగావాట్ల పవన విద్యుత్ స్థాపిత సామర్థ్యం ఉండగా, 2025-26లో పవన విద్యుత్ ద్వారా 8,902 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి నమోదైంది. ఒక పవన విద్యుత్ ప్రాజెక్టు ఏర్పాటుకు టర్బైన్లతో పాటు రహదారులు, విద్యుత్ మౌలిక సదుపాయాలు, భారీ యంత్రాల రవాణా, సివిల్ పనులు, భద్రత, నిర్వహణ వంటి అనేక సేవలు అవసరమవుతాయి. దీంతో స్థానిక రవాణాదారులు, చిన్న కాంట్రాక్టర్లు, కార్మికులు, హోటళ్లు, భోజనశాలలు, దుకాణాలు, లాడ్జింగ్ నిర్వాహకులకు ఉపాధి, వ్యాపార అవకాశాలు పెరుగుతున్నాయి. ప్రాజెక్టుల కోసం భూములను సమకూర్చే రైతులు, భూ యజమానులు కూడా ఈ ఆర్థిక వ్యవస్థలో భాగస్వాములుగా మారే అవకాశం ఉంది. నిర్మాణ పనులు పూర్తయిన తర్వాత కూడా టర్బైన్ల నిర్వహణ, సాంకేతిక తనిఖీలు, రహదారుల పర్యవేక్షణ, సెక్యూరిటీ, హౌస్‌కీపింగ్, ఇతర సేవలకు నిరంతరం సిబ్బంది అవసరం ఉంటుంది. సమీప గ్రామాల యువతకు ఎలక్ట్రికల్ పనులు, పరికరాల నిర్వహణ, భద్రత, సివిల్ పనులు, డ్రోన్ ఆధారిత తనిఖీలు, సాంకేతిక సేవల్లో శిక్షణ అందిస్తే స్థానికంగానే ఉపాధి పొందే అవకాశాలు పెరుగుతాయి. మహిళలకు కూడా పరిపాలన, క్యాటరింగ్, హాస్పిటాలిటీ, అకౌంటింగ్, కమ్యూనిటీ సేవలు, చిన్నతరహా వ్యాపారాల్లో అవకాశాలు కల్పించవచ్చు. పవన విద్యుత్ ప్రాజెక్టుల ప్రయోజనాలను కేవలం విద్యుత్ ఉత్పత్తికే పరిమితం చేయకుండా గ్రామీణ అభివృద్ధితో అనుసంధానించాల్సిన అవసరం ఉంది.

**ప్రాజెక్టుల వల్ల స్థానిక ప్రజలకు మరింత ప్రయోజనం**

ప్రాజెక్టుల ద్వారా ఏర్పడే రహదారులు గ్రామీణ రవాణాను మెరుగుపరచడంతో పాటు, స్థానికంగా వస్తువులు, సేవల కొనుగోళ్లు చిన్న వ్యాపారాలకు ఊతమివ్వగలవు. పాఠశాలలు, ఆరోగ్య సదుపాయాలు, నైపుణ్య శిక్షణ వంటి కమ్యూనిటీ అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇస్తే ప్రాజెక్టుల వల్ల స్థానిక ప్రజలకు మరింత ప్రయోజనం చేకూరుతుంది. అదే సమయంలో భూముల వినియోగం, నిర్మాణ పనులు, స్థానికులకు లభించే అవకాశాలు, సమస్యల పరిష్కార విధానం వంటి అంశాలపై ప్రజలకు పారదర్శకంగా సమాచారం అందించాలి. సమర్థవంతమైన ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను ఏర్పాటు చేయడం ద్వారా స్థానిక సమస్యలు పెద్ద వివాదాలుగా మారకుండా నివారించవచ్చు. పవన విద్యుత్ రంగం విస్తరిస్తున్న నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాలు కేవలం టర్బైన్ల ఏర్పాటుకు వేదికలుగా కాకుండా ఆర్థిక అభివృద్ధిలో భాగస్వాములుగా మారాల్సిన అవసరం ఉంది. పవన విద్యుత్ ప్రాజెక్టుల విజయాన్ని కేవలం ఉత్పత్తి అయ్యే మెగావాట్లతోనే కాకుండా స్థానికంగా సృష్టించే ఉపాధి, బలోపేతం చేసే చిన్న వ్యాపారాలు, యువతకు అందించే నైపుణ్యాలు, గ్రామీణ కుటుంబాలకు అదనపు ఆదాయ అవకాశాలను అందించాల్సిన అవసరం ఉంది.

# ఆలూరు నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలి: కప్పట్రాల్ల బొజ్జమ్మ

**కార్యకర్తలకు టీడీపీ అండగా ఉంటుంది.. ఎవరూ అధైర్యపడొద్దు**







**దేవనకొండ ఆగస్టు 24 (ప్రజా రిపబ్లిక్ న్యూస్):-** ఆలూరు నియోజకవర్గ అభివృద్ధి కార్యాచరణలో భాగంగా ఆలూరులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పార్టీ కార్యకర్తల సమావేశంలో రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాల్ల బొజ్జమ్మ నియోజకవర్గ ప్రజల సమస్యలను రాష్ట్ర మంత్రుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ సమావేశానికి రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత, నియోజకవర్గ ఇన్‌చార్జి జ్యోతి, జిల్లా అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా బొజ్జమ్మ మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ కోసం కష్టపడి పనిచేసే కార్యకర్తలు ఎంతోమంది ఉన్నారని, ఎవరూఅధైర్యపడాల్సిన అవసరం లేదని అన్నారు. పార్టీ కోసం కష్టపడుతున్న ప్రతి కార్యకర్తకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. తాను కూడా ఫ్యాక్షన్ రాజకీయాల కారణంగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్న కుటుంబం నుంచి వచ్చానని, కార్యకర్తల కష్టాలు తనకు తెలుసని పేర్కొన్నారు. పి.కోటంకొండకు హంద్రీనీవా నీరు ఇవ్వాలి. దేవనకొండ మండలంలోని పి.కోటంకొండ గ్రామంలో ఉన్న చిన్న చెరువుకు హంద్రీనీవా ద్వారా నీటిని విడుదల చేసి గ్రామ ప్రజల సాగునీటి అవసరాలను తీర్చాలని బొజ్జమ్మ మంత్రి నిమ్మల రామానాయుడును కోరారు. ఫ్యాక్షన్ ప్రభావిత గ్రామమైన పి.కోటంకొండ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. దేవనకొండలో బీసీ హాస్టల్, మోడల్ స్కూల్ ఏర్పాటు చేయాలిదేవనకొండ మండలంలో బీసీ హాస్టల్, మోడల్ స్కూల్ లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని బొజ్జమ్మ తెలిపారు. మండలానికి బీసీ హాస్టల్‌తో పాటు మోడల్ స్కూల్ మంజూరు చేసే అంశాన్ని ప్రభుత్వం పరిశీలించాలని కోరారు. జోహరాపురం తాగునీటి సమస్య పరిష్కరించాలి. ఆస్పరి మండలం జోహరాపురం గ్రామంలో నెలకొన్న నీటి సమస్యను కూడా బొజ్జమ్మ మంత్రుల దృష్టికి తీసుకెళ్లారు. గ్రామ ప్రజలకు శాశ్వతంగా తాగునీరు అందేలా తక్షణ చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఆలూరు నియోజకవర్గంలో సాగునీరు, విద్య, తాగునీరు, గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని బొజ్జమ్మ కోరారు. ప్రజలు, కార్యకర్తల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఆమె తెలిపారు.

# పశువులకు పశుగ్రాసం అందించాలి

## వజ్రకరూరు తహసీల్దార్‌కు వినతి



**వజ్రకరూరు ఆగస్టు 24 (రిపబ్లిక్ న్యూస్):** మండలంలో పశువులకు పశుగ్రాసం, తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని, మూగజీవాలను దృష్టిలో ఉంచుకుని వెంటనే పశుగ్రాసం అందించాలని రాష్ట్ర ఉపాధ్యక్షుడు మొలక బాలరామాంజనేయులు కోరారు. ఈ మేరకు వజ్రకరూరు మండల తాహసిల్దార్ కి వినతిపత్రం సమర్పించారు.మండలంలోని పలు గ్రామాల్లో వర్షాలు లేకపోవడంతో పచ్చిక బయళ్లు అందుబాటులో లేక పశువులకు మేత, నీరు కరువయ్యాయని తెలిపారు. దీంతో రైతులు తమ పశువులను పోషించేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. అనంతపురం జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో పశుగ్రాసం పంపిణీ చేస్తున్న నేపథ్యంలో వజ్రకరూరు మండలానికి కూడా పశుగ్రాసం సరఫరా చేయాలని కోరారు.మూగజీవాల పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం తక్షణమే స్పందించి పశుగ్రాసం అందించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రైతుల ఇబ్బందులను పరిష్కరించేందుకు అధికారులు చొరవ చూపాలని కోరారు. కార్యక్రమంలో మండల రైతులు, నాయకులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు "చేయూత"

## మోంచో ఫెర్రర్ ను ఆహ్వానించిన నిర్వాహకులు

**రోటరీ ఇంటర్నేషనల్ సేవలు అభినందనీయం -ఆర్డిటి డైరెక్టర్ మోంచో ఫెర్రర్**




**అనంతపురం సంక్షేమం, ఆగస్టు 24,(రిపబ్లిక్ న్యూస్):** రోటరీ ఇంటర్నేషనల్ సేవలు అభినందనీయమనిఆర్డిటి డైరెక్టర్ మోంచో ఫెర్రర్ అన్నారు. ఈ సందర్భంగాదివ్యాంగులకు ఉచితంగా కృత్రిమ చేతులను అందించేందుకు రోటరీ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 3160, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో "చేయూత" కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగాఆర్‌డీటీ ప్రోగ్రాం డైరెక్టర్ మోంచో ఫెర్రర్‌ను నిర్వాహకులు ఆహ్వానించారు. ఈ నెల 30న అనంతపురంలోని ఎస్ఎస్‌బీఎన్ కళాశాల ప్రాంగణంలో కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు.అవసరమైన దివ్యాంగులకు ఎలాంటి వ్యయం లేకుండా కృత్రిమ చేతులను అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. కార్యక్రమం ద్వారా కృత్రిమ చేతులు అవసరమైన పలువురికి ప్రయోజనం చేకూరనుందని తెలిపారు. సామాజిక సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యమిస్తూ రోటరీ ఇంటర్నేషనల్ అందిస్తున్న సేవలను మోంచో ఫెర్రర్ అభినందించారు. ఈ సందర్భంగా ఆర్డిటి డైరెక్టర్ మాట్లాడుతూ అవసరంలో ఉన్న వారికి ఉపయోగపడే ఇటువంటి కార్యక్రమాలు సమాజంలో సానుకూల మార్పునకు దోహదపడతాయని పేర్కొన్నారు. అనంతరం "చేయూత" కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను మోంచో ఫెర్రర్ ఆవిష్కరించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు రోటరీ, రెడ్‌క్రాస్ ప్రతినిధులు సమన్వయంతో ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం కృత్రిమ చేతులు అవసరమైన దివ్యాంగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు.కార్యక్రమంలో అనిల్‌కుమార్, డాక్టర్ మనోరంజన్‌రెడ్డి, రోటరీ క్లబ్, ఇన్నర్‌వీల్ ప్రతినిధి సుధీర్ తదితరులు పాల్గొన్నారు.ం

# నేడు ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కమిటీ ఎన్నికలు

**అనంతపురం ప్రతినిధి, ఆగస్టు 24,(రిపబ్లిక్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్) అనంతపురం జిల్లా కమిటీ ఎన్నికలు మంగళవారం నిర్వహించనున్నట్లు రాష్ట్ర ఉపాధ్యక్షులు రేపటి రామాంజనేయులు తెలిపారు. అనంతపురం నగరంలోని మెడికల్ కళాశాల పక్కన ఉన్న ఐఎంఏ హాల్లో ఉదయం 10 గంటలకు ఎన్నికలు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు.జిల్లా కమిటీ ఎన్నికలను ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, రాయలసీమ జిల్లాల ఇన్‌చార్జి జయరాజు పర్యవేక్షించనున్నట్లు తెలిపారు. ఎన్నికల అధికారిగా తలారి రామాంజనేయులు వ్యవహరిస్తారని పేర్కొన్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లు పూర్తిచేసినట్లు తెలిపారు.ఏపీడబ్ల్యూజేఎఫ్‌లో సభ్యత్వం కలిగిన ప్రతి జర్నలిస్టు ఎన్నికల్లో తప్పనిసరిగా పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని రేపటి రామాంజనేయులు పిలుపునిచ్చారు. జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ కోసం పనిచేసే జిల్లా కమిటీని ఎన్నుకోవడంలో సభ్యులు చురుగ్గా పాల్గొనాలని కోరారు.

# విద్యార్థి మృతి బాధాకరం

**విద్యార్థి సంఘాలు -మృతి చెందిన విద్యార్థికి రూ.50 లక్షల పరిహారం ఇవ్వాలి**

**గాయపడిన విద్యార్థికి రూ.25 లక్షలు అందించాలి -విద్యార్థి సంఘాల డిమాండ్**






**అనంతపురం ప్రతినిధి, ఆగస్టు 24,(రిపబ్లిక్ న్యూస్):** ప్రభుత్వ సంక్షేమ హాస్టల్లో విద్యార్థి మృతి చెందడం చానా బాధాకరమని విద్యార్థి సంఘాలు పేర్కొన్నాయి. ఈ సందర్భంగా తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశాయి. ఈ సందర్భంగా సెట్టూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ వసతి గృహంలో గోడ కూలి విద్యార్థి మృతి చెందిన ఘటనపై విద్యార్థి సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. మృతిచెందిన విద్యార్థి కుటుంబానికి రూ.50 లక్షల నష్టపరిహారం, గాయపడిన విద్యార్థికి రూ.25 లక్షల పరిహారం అందించాలని డిమాండ్ చేశాయి. ఈ మేరకు సోమవారం స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద పీడీఎస్‌యూ, ఏఐఎఫ్‌డీఎస్, యూఎస్ఎఫ్ఐ, ఎంఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు.నిర్లక్ష్యమే కారణం..బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి : ఈ సందర్భంగా పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.వీరేంద్ర ప్రసాద్, ఏఐఎఫ్‌డీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు సీఎం సిద్ధు, యూఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి భీమేష్, ఎంఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంత్రి సుదర్శన్ మాట్లాడుతూ అనంతపురం జిల్లా కరువు పరిస్థితుల కారణంగా విద్యార్థులు చదువుల కోసం ఇంటికి దూరంగా హాస్టళ్లలో ఉంటున్నారని తెలిపారు. అలాంటి విద్యార్థులకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ వసతి గృహాల్లో కనీస మౌలిక సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని ఆరోపించారు. సంక్షేమ హాస్టల్లో కనీసం నీటి సదుపాయం లేకపోవడంతో విద్యార్థులు బహిర్భూమికి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని, ఈ క్రమంలోనే ప్రమాదవశాత్తు గోడ కూలి విద్యార్థి మృతిచెందడం అత్యంత విషాదకరమన్నారు. మరో విద్యార్థి తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటనకు హాస్టల్ నిర్వాహకుల లోపాలు, సిబ్బంది నిర్లక్ష్యమే కారణమని బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.భద్రతకు చర్యలు తీసుకోకపోతే.. ఉద్యమాలు చేపడతాం : మృతిచెందిన విద్యార్థి కుటుంబానికి రూ.50 లక్షలు, గాయపడిన విద్యార్థికి రూ.25 లక్షల నష్టపరిహారం వెంటనే ప్రకటించాలని కోరారు. వసతి గృహాల్లో విద్యార్థులకు తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్, భద్రత తదితర మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు అందిస్తున్న కాస్మోటిక్ చార్జీలను రూ.3 వేలకు పెంచాలని కోరారు.ప్రభుత్వం వెంటనే స్పందించి విద్యార్థుల భద్రతకు చర్యలు తీసుకోకపోతే అన్ని విద్యార్థి సంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని నాయకులు హెచ్చరించారు. కార్యక్రమంలో శంకర్, ఉదయ్, మహేంద్ర, తరుణ్, భాస్కర్, ప్రసాద్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# ఇస్కాల లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా సాగునీటినీ విడుదల చేసిన ఎమ్మెల్యే గిత్త.జయసూర్య

**పాములపాడు ఆగస్టు 24 రిపబ్లిక్ న్యూస్:-**



నందికొట్కూరు నియోజకవర్గం,పాములపాడు మండలంలోని, ఇస్కాల లిఫ్ట్ ఇరిగేషన్ పథకం ద్వారా 20 క్యూసెక్కుల 2000 ఎకరాలకు సాగునీటిని తాగునీటిని నందికొట్కూరు శాసనసభ్యులు గిత్త.జయసూర్య బటన్ ఆన్ చేసి విడుదల చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గిత్త.జయసూర్య మాట్లాడుతూ రైతులకు సాగునీరు అందించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. సాగునీటి వనరులను సద్వినియోగం చేసుకుంటూ ప్రతి ఎకరాకు నీరు అందేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నీరు విడుదల చేయడంతో ఇస్కాల గ్రామ రైతులు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే గిత్త.జయసూర్య కి శాలువాలు కప్పి, పూల బొకేలు చేతికి అందించి కృతజ్ఞతలు తెలిపారు. రైతుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ, నందికొట్కూరు నియోజకవర్గంలో సాగునీటి సౌకర్యాల అభివృద్ధికి కృషి చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పగిడ్యాల మండల కన్వీనర్ పలచాని మహేశ్వర్ రెడ్డి, అబ్జర్వర్ వెంకటశివుడు, మండల కన్వీనర్ జి.రవీంద్రారెడ్డి, మద్దూరు సొసైటీ చైర్మన్ వాడాల జనార్దన్ రెడ్డి, కూటమి నాయకులు కార్యకర్తలు ప్రభుత్వ అధికారులు ఏఎస్ఐ–జోసెఫ్, భానుముక్కల బల్లమూరి వెంకటేశ్వరరావు, జూటూరు నాయిని మధు, టిడిపి కల్చర్ మండల అధ్యక్షుడు భావన వినోద్ కుమార్, తెలుగు యువత మండల అధ్యక్షుడు షేక్.కరీం భాషా, రుద్రవరం రాచపుడి.సురేష్, లింగాల మాజీ సర్పంచ్ మల్లేశ్వర్ రెడ్డి, ఇస్కాల లింగస్వామి, ఏర్వ.నాగలక్ష్మి రెడ్డి, చెలిమిల్ల ఆదినారాయణ, జలవనరుల శాఖ అధికారులు రైతులు పాల్గొన్నారు.

# వేంపెంటలో నిర్వహించిన ఇంటింటికి కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే గిత్త.జయసూర్య

**పాములపాడు ఆగస్టు 24 రిపబ్లిక్ న్యూస్:-**



పాములపాడు మండలంలోని,వేంపెంట గ్రామంలో "రెండేళ్ల నమ్మకంఅభివృద్ధిసంక్షేమం" కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి కూటమి ప్రభుత్వం డోర్ టు డోర్ ప్రచారంలో పాల్గొని, కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు, ప్రజలకు అందుతున్న ప్రయోజనాలను నందికొట్కూరు శాసనసభ్యులు గిత్త.జయసూర్య ప్రభుత్వ అధికారులు, నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి తెలుపుతూ, కరపత్రాలు ఇచ్చి, అవగాహన కల్పించడం జరిగింది.

ప్రజల సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని ఎమ్మెల్యే గిత్త.జయసూర్య తెలిపారు.

ఈ కార్యక్రమంలో టిడిపి నియోజవర్గ అబ్జర్వర్ వెంకటశివుడు యాదవ్, మండల కన్వీనర్ జి.రవీంద్రారెడ్డి, వేంపెంట గ్రామ మాజీ సర్పంచ్ టేకూరి.రామసుబ్బమ్మ, సొసైటీల చైర్మన్లు లక్ష్మీకాంతరెడ్డి, వాడాల జనార్ధన్ రెడ్డి, టిడిపి బీసీ సెల్ మండల అధ్యక్షుడు కంభం.మోహన్ గౌడ్, మాజీ సర్పంచ్ వై.మాణిక్యమ్మ, నాయకులు చెల్లె.హరినాధ రెడ్డి, బండ్లమూరి వెంకటేశ్వరరావు, టిడిపి కల్చరల్ మండల అధ్యక్షుడు భావన వినోద్ కుమార్, తెలుగు యువత మండల అధ్యక్షుడు షేక్.కరీం బాషా, రుద్రవరం రాచపుడి.సురేష్, జూటూరు నాయిని మధు, తహసిల్దార్ జి.సుభద్రమ్మ, ఇన్చార్జి ఎంపీడీవో & ఈఓఆర్డి సులోచన, వివిజి రాంజీ ఏపీవో బి.జయంతి, జెఈ– సువర్చల, ఆర్ఐ డి.ఖాజాబీ, అగ్రికల్చర్ ఏవో ఎం.వెంకట మహేశ్వర్ రెడ్డి, ఐకెపి ఏపిఎం–ఏ.ఉమామహేశ్వరి, ఏఎస్ఐ జోసెఫ్, ఐసిడిఎస్ సూపర్వైజర్, వేంపెంట టీడీపీ గ్రామ నాయకులు ఎంపీటీసీ బోనాల నాగలక్ష్మమ్మ, నీటి సంఘం వైస్ ప్రెసిడెంట్ (డీసీ)ఆల్ఫ్రైడ్, బూత్ కన్వీనర్ బోనపల్లె వినయ్ కుమార్, బీసీ సెల్ మండల సెక్రటరీ మల్లికార్జున నాయుడు, మాజీ ఉప సర్పంచ్, మాజీ ఎంపీటీసీ శివకుమార్, యువరాజు, నెంబర్ లక్ష్మన్న, చిన్న స్వామి ఆచారి, వేమా రెడ్డి, జనసేన శేషు, సోమాని నాయక్, బోనాల భాస్కర్, రత్నాకర్, నారాయణ, గోకారి, నులక చంద్ర, శేషురెడ్డి, బాబు రావు, హరికృష్ణ నాయక్, సుబ్బారావు, ఎర్రసాని రాము, తాటిపాటి నాయుడు, శ్యామా రాజు, శ్రీధర్, నాగరాజు, జీవన్న,ప్రసాద్, నాగేశ్వర్ నాయక్, బాలాజీ, సుబ్బారాయుడు, శీలం శ్రీనివాసులు, సురేష్, జయన్న, మొగిలి శ్రీను, పెద్ద రాజయ్య, రామయ్య, ఆదిరెడ్డి, లెనిన్ బాబు, బాలస్వామి, చంద్రశేఖర్ గౌడ్, శంకరాములు నాయక్, సోముల నాయక్, ఇస్కాల ఏర్వ.నాగలక్ష్మి రెడ్డి, లింగస్వామి, చెలిమిల్ల మాజీ సర్పంచ్ ఆదినారాయణ, లింగాల మాజీ సర్పంచ్ మల్లేశ్వర్ రెడ్డి, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్లు యాదవ్, పగిడ్యాల మండల కన్వీనర్ పలచాని మహేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్యే గవర్నమెంట్ పిఏ రవీంద్ర, సోషల్ మీడియా ప్రతినిధి ప్రవీణ్, ప్రభుత్వ శాఖల అధికారులు, సచివాలయాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఆస్తులపై రాజకీయ కబ్జా ఆపాలి..

**ప్రజా ఆహార భద్రతకు విఘాతం కలిగించవద్దు! ఆర్ ఎ ఆర్ ఎస్ కాపాడాలి.. -తాత్కాలిక కలెక్టరేట్‌ను తక్షణమే తరలించాలి**

**నూనెపల్లె మార్కెట్ యార్డులో రాజకీయ పార్టీకి కేటాయించిన 2 ఎకరాల భూమిని రద్దు చేయాలి- అఖిలపక్ష ఐక్యవేదిక డిమాండ్**

**ప్రజా సమస్యల పరిష్కార వేదికలో నంద్యాల జిల్లా కలెక్టర్ కు పిటిషన్లు ఇచ్చిన అఖిలపక్ష ఐక్యవేదిక నాయకులు.**

**నంద్యాల ఆగస్టు 24( రిపబ్లిక్ న్యూస్)**



నంద్యాల ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం తాత్కాలిక కలెక్టరేట్‌ను తక్షణమే తరలించి, పరిశోధనా కేంద్రాన్ని పూర్తిస్థాయిలో వ్యవసాయ పరిశోధనకు వినియోగించాలని అఖిలపక్ష ఐక్యవేదిక డిమాండ్ చేసింది. ఆర్ ఏ ఆర్ ఎస్ తక్షణమే కలెక్టర్ కార్యాలయాన్ని తరలించాలనీ, నూనెపల్లె మార్కెట్ యార్డులో రాజకీయ పార్టీకి కేటాయించిన రెండు ఎకరాల భూ కేటాయింపును రద్దు చేయాలని కోరుతూ రెండు వేర్వేరు పిటిషన్లను సోమవారం నంద్యాల జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఐక్యవేదిక కన్వీనర్ ఏరువ రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో వేదిక నాయకులు జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియాకు అందచేసారు.

అనంతరం ఐక్యవేదిక నాయకులు మీడియాతో మాట్లాడుతూ..

125 ఏళ్ల వ్యవసాయ పరిశోధనా వారసత్వానికి ఆర్ ఏ ఆర్ ఎస్ ప్రతీక అని, కరువు ప్రాంత రైతులకు ఉపయోగపడే వంగడాలు, సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధిలో ఇది కీలక పాత్ర పోషించిందని నాయకులు తెలిపారు. ఐదేళ్లుగా కలెక్టరేట్ కొనసాగడం వల్ల పరిశోధనా వాతావరణం దెబ్బతింటోందని, ఆర్కె వి వై నాబార్డ్ నిధులతో ఏర్పాటు చేసిన ప్రయోగశాలలు, పరిశోధనా మౌలిక వసతులను తిరిగి పూర్తిస్థాయిలో వ్యవసాయ పరిశోధనకే వినియోగించాలని కోరారు.

అదేవిధంగా, నూనెపల్లె మార్కెట్ యార్డులో రైతుల ప్రయోజనాల కోసం ఉద్దేశించిన 2 ఎకరాల భూమిని రాజకీయ పార్టీ కార్యాలయానికి కేటాయించడం తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఆ భూమిని తిరిగి మార్కెట్ యార్డు పరిధిలోకి తీసుకువచ్చి గోదాములు, కోల్డ్ స్టోరేజ్, ఈ–ట్రేడింగ్, ఇతర రైతు వసతులు ఏర్పాటు చేయాలని కోరారు.

ఒకవైపు శాశ్వత కలెక్టరేట్ నిర్మాణానికి భూమి అందుబాటులో లేదని ప్రభుత్వం చెబుతూ, మరోవైపు రైతుల ప్రయోజనాల కోసం ఉద్దేశించిన మార్కెట్ యార్డు భూమిని రాజకీయ పార్టీకి కేటాయించడం విధానపరమైన విరుద్ధత కాదా? అని అఖిలపక్ష ఐక్యవేదిక ప్రశ్నించింది.

గతంలో ఇదే మార్కెట్ యార్డు భూమి రైతుల ప్రయోజనాలకు అత్యంత కీలకమని అధికారులు న్యాయస్థానంలో పేర్కొన్న విషయాన్ని గుర్తుచేస్తూ.. ఇప్పుడు అదే భూమిని రాజకీయ పార్టీకి కేటాయించడం వెనుక ఉన్న కారణాలను ప్రభుత్వం ప్రజలకు స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు.

"ప్రజా ఆస్తులు ఏ రాజకీయ పార్టీ ఆస్తులు కావు.. అవి ప్రజల ఆస్తులు. వ్యవసాయ పరిశోధనను రక్షించడం, రైతుల భవిష్యత్తును కాపాడటం, భావితరాల ఆహార భద్రత కల్పించడం ప్రభుత్వ బాధ్యత" అని నాయకులు పేర్కొన్నారు.

**అఖిలపక్ష ఐక్యవేదిక ప్రధాన డిమాండ్లు**

– ఆర్ ఏ ఆర్ ఎస్ ప్రాంగణంలోని తాత్కాలిక కలెక్టరేట్‌ను తక్షణమే ప్రత్యామ్నాయ స్థలానికి తరలించాలి.

– ఆర్ ఏ ఆర్ ఎస్ ప్రయోగశాలలు, పరిశోధనా మౌలిక వసతులను పూర్తిగా వ్యవసాయ పరిశోధనకే వినియోగించాలి.

– నూనెపల్లె మార్కెట్ యార్డులో రాజకీయ పార్టీకి కేటాయించిన 2 ఎకరాల భూమి కేటాయింపును తక్షణమే రద్దు చేయాలి.

– సదరు భూమిని తిరిగి మార్కెట్ యార్డు పరిధిలోకి తీసుకువచ్చి గోదాములు, కోల్డ్ స్టోరేజ్, ఈ–ట్రేడింగ్ వంటి రైతు వసతులు ఏర్పాటు చేయాలి.

– ఆ స్థలంలో జరుగుతున్న రాజకీయ నిర్మాణ పనులను వెంటనే నిలిపివేయాలి.

జిల్లా కలెక్టర్ గారు ఈ రెండు అంశాలపై తక్షణమే స్పందించి, న్యాయం చేయాలని అఖిలపక్ష ఐక్యవేదిక తరుపున విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

జిల్లా కలెక్టర్ గారు సానుకూలంగా స్పందిస్తూ ఈ విషయాలను పరిశీలిస్తామని హామీ ఇచ్చారు.

ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానంను రక్షించండి..రైతన్న భవిష్యత్తును కాపాడండి.. ప్రజా ఆస్తులను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత ఈ నినాదంతో పట్టణంలో ప్రజా అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని ప్రభుత్వం ఈ అంశాలపై సానుకూలంగా స్పందించకపోతే వాడవాడలా ఈ అంశాలను ప్రజల దగ్గరకు తీసుకెళ్ళి ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్, న్యాయవాది శంకరయ్య, రాయలసీమ సాగునీటి సాధన సమితి ఉపాధ్యక్షులు యర్రం శంకర్ రెడ్డి, ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రాజశేఖర్, ఎస్ డి పి ఐ నాయకులు మజీద్, యాగంటి బసవేశ్వర రైతు సంఘం నాయకులు కొండారెడ్డి, సిపిఎం ముస్లిం ఐక్యవేదిక జిల్లా వైస్ ప్రెసిడెంట్ షేక్ పెద్ద మున్నా, సిపిఐ సోమన్న, పట్నం రాముడు, రాఘవేంద్ర గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# శబ్ద కాలుష్యంపై ట్రాఫిక్ పోలీసుల ఉక్కుపాదం

**మోడిఫైడ్ సైలెన్సర్లు, అధిక శబ్ద హారన్లపై ప్రత్యేక తనిఖీలు**

**55 వాహనాలపై ఎంవీఐ చట్టం ప్రకారం ఈ-చలాన్లు**

**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 24)**





కర్నూలు నగరంలో శబ్ద కాలుష్యాన్ని నియంత్రించేందుకు ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు ట్రాఫిక్ సీఐ మన్సూరుద్దీన్ ఆధ్వర్యంలో ఓల్డ్ పీసీఆర్ సర్కిల్ పరిసర ప్రాంతాల్లో వాహనాలపై ప్రత్యేక తనిఖీలు చేపట్టారు.తనిఖీల్లో అధిక శబ్దం చేసే మోడిఫైడ్ సైలెన్సర్లను అమర్చుకున్న 5 ద్విచక్ర వాహనాలను గుర్తించారు. వాటి సైలెన్సర్లను తొలగించి స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా నిబంధనలకు విరుద్ధంగా పెద్ద శబ్దంతో హారన్లు వినియోగిస్తున్న 50 ఆటోలను గుర్తించి, వాటి హారన్లను తొలగించారు.ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన మొత్తం 55 వాహనాలపై ఎంవీఐ చట్టం ప్రకారం ఈ–చలాన్లు విధించారు.పాఠశాలలు, ఆసుపత్రులు, నివాస ప్రాంతాల్లో అధిక శబ్దంతో ప్రజలకు ఇబ్బందులు కలిగించే వాహనదారులపై ఇకపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ సీఐ మన్సూరుద్దీన్ హెచ్చరించారు. వాహనదారులు మోడిఫైడ్ సైలెన్సర్లు, అధిక శబ్దం చేసే హారన్లను వినియోగించకుండా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు.ప్రజలకు ఇబ్బంది కలిగించే శబ్ద కాలుష్యాన్ని అరికట్టేందుకు నగరంలో ఇటువంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని పోలీసులు తెలిపారు.

# నగర స్వచ్ఛతకు ప్రవేశ రహదారులే ప్రామాణికం

**ఆదేశాల అమలులో అలసత్వం సహించను: కమిషనర్ చల్లా ఓబులేసు**

**చెత్త వాహనాలను పూర్తి సామర్థ్యంతో వినియోగించాలి**





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 24)**నగరంలోకి ప్రవేశించే ప్రధాన రహదారులు పరిశుభ్రంగా, సుందరంగా కనిపించేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు అధికారులను ఆదేశించారు. నగర ప్రవేశ రహదారుల పరిశుభ్రత నగర స్వచ్ఛతకు ప్రామాణికంగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు.కమిషనర్ నగర పరిధిలోని ఎన్‌హెచ్–44 సర్వీస్ రహదారులను పరిశీలించి పారిశుద్ధ్య పనుల తీరును సమీక్షించారు. బాలాజీనగర్ వద్ద పర్యటిస్తున్న సమయంలో 16వ శానిటేషన్ డివిజన్ కార్యదర్శులు కమిషనర్‌ను కలిసి డ్రైవర్లు, లోడర్లు ఒక పూట మాత్రమే విధులు నిర్వహిస్తున్నారని, చెత్త వాహనాలను పూర్తి సామర్థ్యంతో వినియోగించడం లేదని ఫిర్యాదు చేశారు.దీంతో కమిషనర్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఎంహెచ్ఓ, శానిటేషన్ సూపర్‌వైజర్ మస్టర్ వద్దకు వెళ్లి సిబ్బందితో మాట్లాడాలని ఆదేశించారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తూ ఆదేశాలను పాటించని సిబ్బందిపై కఠిన చర్యలకు సిఫారసు చేయాలని సూచించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పారిశుద్ధ్య సిబ్బంది తమకు కేటాయించిన విధులను పూర్తి స్థాయిలో నిర్వర్తించాలని అన్నారు. చెత్త వాహనాలను పూర్తి సామర్థ్యంతో నింపుకుని డంప్‌యార్డుకు తరలించాలని ఆదేశించారు. విధుల నిర్వహణలో, అధికారుల ఆదేశాల అమలులో అలసత్వం వహించే సిబ్బందిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని స్పష్టం చేశారు.అనంతరం బళ్లారి చౌరస్తాలోని ఆంజనేయ స్వామి ఆలయం వెనుక నిర్మించిన నూతన రహదారిని కమిషనర్ పరిశీలించారు. అలాగే సెట్కూర్ కార్యాలయం వద్ద ఉన్న అన్న క్యాంటీన్‌ను తనిఖీ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ ఎం. రఘు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు మునిస్వామి, ఏంజెల్ ప్రణిత, కుర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులు విడుదల చేయాలి

**కలెక్టరేట్ ఎదుట డీహెచ్‌పీఎస్ ధర్నా -దళితుల సంక్షేమ నిధులను ఇతర పథకాలకు మళ్లించొద్దు**

**డీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు రామచంద్ర, నాయకుల డిమాండ్**

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 24)**




ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులను తక్షణమే విడుదల చేసి, ఎస్సీల జనాభా నిష్పత్తి మేరకు నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ దళిత హక్కుల పోరాట సమితి (డీహెచ్‌పీఎస్) ఆధ్వర్యంలో కర్నూలు కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. డీహెచ్‌పీఎస్ రాష్ట్ర సమితి పిలుపు మేరకు జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షుడు రామచంద్ర అధ్యక్షత వహించారు.

ఈ సందర్భంగా జిల్లా నిర్మాణ బాధ్యులు ఎస్. మునియప్ప, జిల్లా గౌరవ అధ్యక్షుడు ఆర్. గురుదాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి సి. మహేష్ మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఎస్సీల పట్ల కపట ప్రేమ చూపుతోందని విమర్శించారు. గత కొన్నేళ్లుగా ఎన్ఎస్ఎఫ్‌డీసీ నిధులను సక్రమంగా విడుదల చేయకపోవడం వల్ల ఎస్సీల ఆర్థికాభివృద్ధి దెబ్బతింటోందని ఆవేదన వ్యక్తం చేశారు.

ఎస్సీ జనాభా నిష్పత్తికి అనుగుణంగా ప్రత్యేక నిధులు కేటాయించి, వాటిని పూర్తిగా ఎస్సీల సంక్షేమం, అభివృద్ధికే వినియోగించాలని వారు డిమాండ్ చేశారు. ఎస్సీ సబ్‌ప్లాన్ కేవలం సంక్షేమ పథకం కాదని, ఎస్సీ కులాల ప్రజలకు ఆర్థిక, సామాజిక, విద్యా రంగాల్లో సమాన అవకాశాలు కల్పించి సమగ్ర అభివృద్ధికి దోహదపడే విధానమని పేర్కొన్నారు.

ఎస్సీల పేదరికాన్ని తగ్గించడం, జీవనోపాధి అవకాశాలను పెంచడం, స్వయం ఉపాధి, నైపుణ్యాభివృద్ధిని ప్రోత్సహించడం, భూమి, గృహం, తాగునీరు, రహదారులు వంటి మౌలిక సదుపాయాలు కల్పించడం సబ్‌ప్లాన్ ప్రధాన ఉద్దేశాల్లో భాగమని తెలిపారు. సామాజిక అసమానతలు, వివక్షను తగ్గించి సమాన అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.

గతంలో భూమి కొనుగోలు, ట్రాక్టర్లు, బస్సులు, చిన్న పరిశ్రమల ఏర్పాటుకు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా నిధులు, రాయితీలు అందేవని, ప్రస్తుతం ఆ పథకాలు నిలిచిపోయాయని ఆరోపించారు. గత రెండేళ్లుగా ఎస్సీ కార్పొరేషన్‌కు నిధులు విడుదల కాలేదని పేర్కొన్నారు. గతంలో లబ్ధిదారులకు మంజూరైన బస్సులు, కార్లు, చిన్న పరిశ్రమలకు సంబంధించిన సుమారు రూ.900 కోట్ల సబ్సిడీ కూడా ఇంకా విడుదల కావాల్సి ఉందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం 202627 బడ్జెట్‌లో రూ.3.32 లక్షల కోట్లకు పైగా కేటాయింపులు చేసినప్పటికీ, ఎస్సీలకు రావాల్సిన వాటా మేరకు నిధులు కేటాయించి, ఖర్చు చేయడం లేదని వారు ఆరోపించారు. ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులను తల్లికి వందనం, పెన్షన్లు, సాధారణ అభివృద్ధి పనులు వంటి పథకాలకు మళ్లించడం వల్ల దళితుల అభివృద్ధికి కేటాయించిన నిధుల లక్ష్యం నీరుగారుతోందని విమర్శించారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే ఎస్సీలకు రావాల్సిన నిధులను విడుదల చేసి, వాటిని దళితుల సంక్షేమం, అభివృద్ధికే వినియోగించాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించని పక్షంలో భవిష్యత్తులో దళిత ప్రజా సంఘాలను కలుపుకొని మరింత విస్తృత స్థాయిలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో డీహెచ్‌పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎం. బీసన్న, కోశాధికారి సి. కుమార్, జిల్లా ప్రజానాట్యమండలి కార్యదర్శి వి. నాగరాజు, సహాయ కార్యదర్శులు అశోక్, రామంజి, శైలజ, మాణిక్యం, జిల్లా నాయకులు సులోచనమ్మ, రంగన్న, రంగప్ప, సుధాకర్, రమేష్, బాలచంద్రుడు, అఖిల్, కళాకార్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# పి సీ సీ మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన మెదక్ ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా రాజకీయ వ్యవహారాల కమిటీ





**మెదక్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 24( రిపబ్లిక్ న్యూస్ )**

మెదక్ ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా రాజకీయ వ్యవహారాల కమిటీ (పి ఏ సి ) సమావేశం లో రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, నారాయణ ఖేడ్ శాసన సభ్యులు డా. సంజీవరెడ్డి, మెదక్ శాసన సభ సభ్యులు డా. మైనంపల్లి రోహిత్, మాజీ శాసన సభ్యులు జగ్గారెడ్డి, అన్ని నియోజక వర్గాల కాంగ్రెస్ పార్టీ నియోజక ఇంచార్జి లు, ఉమ్మడి మెదక్ జిల్లా లోని వివిధ జిల్లాల డీసీసీ అధ్యక్షులు, వివిధ మండలాల బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గత పి ఏ సి సమావేశంలో తీసుకున్న చర్యలు, నిర్ణయాల అమలు పై చర్చించారు. ఎస్ ఐ ఆర్ ఫేస్ 2 పై కార్యాచరణ ప్రణాళిక పై చర్చించారు. అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ఎస్ ఐ ఆర్ పై చర్చించారు.

# విద్యార్థి మృతికి కారకులపై చర్యలు లేవా

## నారా లోకేష్ బాధిత కుటుంబాన్ని పరామర్శించాలి -ఎస్సీ, ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి

**అనంతపురం, ఆగస్టు 24,(రిపబ్లిక్ న్యూస్):** శెట్టూరు మండలంలోని సాంఘిక సంక్షేమ వసతి గృహంలో గోడ కూలి విద్యార్థి హర్షవర్ధన్ తేజ మృతి చెందిన ఘటనకు బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం ఎందుకు జాప్యం చేస్తోందని ఎస్సీ, ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి ప్రశ్నించారు. విద్యార్థి కుటుంబానికి న్యాయం చేయడంతోపాటు ఘటనకు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సోమవారం అనంతపురం నగరంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ (విగ్రహం) కూడలి వద్ద ప్రజా సంఘాల ఆధ్వర్యంలో విద్యార్థి మృతిపై నిరసన కార్యక్రమం నిర్వహించారు.



**కనీస వసతులు లేకపోవడం వల్లే ఇబ్బందులు**

**విద్యార్థి మృతి చెందడం అత్యంత బాధాకరం :** ఈ సందర్భంగా సాకే హరి మాట్లాడుతూ శెట్టూరు మండలంలోని సాంఘిక సంక్షేమ వసతి గృహంలో 8వ తరగతి చదువుతున్న హర్షవర్ధన్ తేజ గోడ కూలిన ఘటనలో మృతి చెందడం అత్యంత బాధాకరమన్నారు. వసతి గృహంలో కనీస వసతులు లేకపోవడం వల్లే విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. ఘటనలో మరో విద్యార్థి అక్షయ్ తీవ్రంగా గాయపడి కాలు విరిగిందన్నారు. విద్యార్థుల భద్రతకు అవసరమైన చర్యలు తీసుకోకుండా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లే ప్రమాదం జరిగిందని విమర్శించారు.

**డబ్బులు ఇప్పిస్తామని చెప్పడం సిగ్గుచేటు :** కన్న కొడుకును కోల్పోయిన కుటుంబానికి న్యాయం చేయకుండా పరిహారం పేరుతో డబ్బులు ఇప్పిస్తామని చెప్పడం సరైన విధానం కాదన్నారు. విద్యార్థి మృతికి కారణమైన అధికారులపై బాధ్యతను నిర్ధారించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మృతదేహాన్ని ఆగమేఘాల మీద స్వగ్రామానికి తరలించి అంత్యక్రియలు నిర్వహించాల్సి రావడం కూడా బాధాకరమన్నారు.

**విద్యార్థుల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి :** రాయదుర్గం పర్యటనకు రానున్న విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మృతి చెందిన విద్యార్థి కుటుంబాన్ని పరామర్శించాలని సాకే హరి కోరారు. ప్రమాదంలో గాయపడిన అక్షయ్ కుటుంబానికి కూడా అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు తాగునీరు, మరుగుదొడ్లు వంటి కనీస సౌకర్యాలు కూడా సరిగా లేవని ఆరోపించారు. వసతి గృహాల్లో మౌలిక వసతులను మెరుగుపరిచి విద్యార్థుల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంటిమద్ది ఓబులేసు, బేడ బుడగ జంగాల రాష్ట్ర కార్యదర్శి శిరిశాల అంజి, ఫైట్ ఫర్ రైట్స్ కేపీ రాజు, జేఏసీ నాయకులు శ్రీధఘట్ట రామాంజనేయులు, కోటంక మల్లేష్, ఈశ్వరయ్య, శ్రీధర్, వన్నూరు స్వామి, బాబు, రమణ తదితరులు పాల్గొన్నారు.

# శాస్త్రోక్తంగా బాలాలయ మహోత్సవం

## భోజనం గ్రామంలో శ్రీ రామాలయం పునరుద్ధరణకు నిధులు మంజూరు







**బండి ఆత్మకూరు, ఆగస్టు 24 ,(రిపబ్లిక్ న్యూస్):-**

బండి ఆత్మకూరు మండలం, భోజనం గ్రామంలో శ్రీ రామాలయం పునరుద్ధరణ కోసం గ్రామ ప్రజల ఆధ్వర్యంలో బాలాలయం క్రతువు అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. సోమవారం స్థానిక టీడీపీ నాయకులు బొల్లవరం మల్లేశ్వర రెడ్డి, ఆలయ చైర్మెన్ సగినేల శ్రీనివాసులు ల ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు వెల్లాల యజ్ఞ రామయ్య శర్మ,అర్చకులు జగదీష్ కుమార్ శర్మ, శ్రీనివాస శర్మ తదితరుల వేదమంత్రోచరణల మధ్య ఆలయ జీర్ణోద్ధరణ క్రతువు ఉదయం నుంచి సాయంత్రం వరకు కొనసాగించారు. ఈ సందర్భంగా గోమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీ సీతారాముల స్వామివారి ప్రతిమలను గోమాతకు తాడుతో కట్టి తొలగించారు. కాగా తిరుమల తిరుపతి దేవస్థానం తరుపున శ్రీవాణి ట్రస్ట్ ద్వారా శ్రీ రామాలయం నిర్మాణానికి నిధులు మంజూరయినట్లు దేవాదాయ శాఖ అధికారులు తెలిపారు. ఈకార్యక్రమంలో స్థానికులు కాలి వర ప్రసాద్, బ్రహ్మానంద రెడ్డి, యం.సి అంకన్న, వడ్డే బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఆలూరు ప్రజా సమస్యలపై మంత్రులకు వినతిపత్రం

## ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ప్రశ్నించిన పాత్రికేయుడు ఓబి రంగస్వామి యాదవ్

**చిప్పగిరి, ఆగస్టు, 24,( రిపబ్లిక్ న్యూస్)**

ఆలూరు నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రశ్నించే పాత్రికేయుడు, ప్రజల పక్షాన ఓబి రంగస్వామి యాదవ్ గౌరవ జల వనరుల అభివృద్ధి శాఖ మంత్రి, కర్నూలు జిల్లా ఇన్‌చార్జి మంత్రి నిమ్మల రామానాయుడు గారికి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత గారికి వినతిపత్రం సమర్పించారు.



వినతిపత్రంలో ప్రధానంగా ఎల్లెల్సీ కాలువకు సాగునీరు, నగరడోన రిజర్వాయర్ పనులు వేగవంతం చేయడం, ఆలూరు పట్టణ తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం, రహదారుల నాణ్యత, బల్లూరుసిద్ధాపురం నెట్‌వర్క్ గ్రామాలకు రహదారి సౌకర్యం, విద్యార్థులకు అదనపు బస్సులు ఏర్పాటు చేయాలని కోరారు.

అలాగే వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో రైతులు, వ్యవసాయ కూలీలకు ప్రభుత్వ సహాయం, బీమా చెల్లించిన రైతులతో పాటు అర్హులైన బీమా లేని రైతులకు కూడా సహాయం అందించాలని కోరారు.

ఆలూరు నియోజకవర్గ గ్రామీణ ప్రాంతాల్లో జింకల వల్ల పంటలకు జరుగుతున్న నష్టం, ఆలూరు పట్టణంలో కోతుల బెడదకు శాశ్వత పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేశారు. చెరువులు, కుంటలు, ఫీడర్ కాలువల పునరుద్ధరణకు చర్యలు చేపట్టాలని కోరారు.

ఇప్పటికే ఆయా ప్రజా సమస్యలపై తాను వార్తా కథనాల ద్వారా అధికారుల దృష్టికి తీసుకువచ్చిన విషయాన్ని మంత్రుల దృష్టికి తీసుకెళ్లారు. 30 ఏళ్లుగా ప్రజలు ఎదురుచూసిన రహదారి, దాని నాణ్యతపై గతంలో ప్రశ్నించిన అంశాన్ని కూడా వినతిపత్రంలో ప్రస్తావించారు. ప్రజా పనుల్లో పారదర్శకత కోసం రహదారి నిర్మాణ సమయంలో పాత రహదారి, కొత్త రహదారి పనుల నాణ్యతను ప్రజలకు మీడియా ద్వారా వివరించాలని, నాణ్యత లోపం జరిగితే కాంట్రాక్టర్ తప్పిదమా, అధికారుల పర్యవేక్షణ లోపమా అనే విషయాన్ని ప్రజలకు స్పష్టంగా తెలియజేయాలని కోరారు.

"ఏ శాఖకు సంబంధించిన సమస్య అయితే, ఆ శాఖ అధికారులతో చర్చించి, తీసుకున్న నిర్ణయాలు మరియు చర్యలను మీడియా ద్వారా ప్రజలకు తెలియజేయాలి. ప్రజల సమస్యలకు పరిష్కారం చూపించడమే ప్రశ్నించే పాత్రికేయుడి లక్ష్యం" అని ఓబి రంగస్వామి యాదవ్ పేర్కొన్నారు.

# పుట్టినరోజు సందర్భంగా వెంకటేశ్వర స్వామి దర్శనం తీసుకున్న సర్పంచ్ ఓగ్గు సాయి కిరణ్ యాదవ్

**ఆందోల్ నియోజకవర్గ ప్రతినిధి ఆగస్టు 24( రిపబ్లిక్ న్యూస్ )**

ఆందోల్ మండలం నేరడు గుంట గ్రామ సర్పంచ్ ఒగ్గు సాయికిరణ్ యాదవ్ తన పుట్టినరోజు సందర్భంగా తిరుపతి లో శ్రీ వెంకటేశ్వర స్వామివారి నీ దర్శించుకుని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాయొక్క పుట్టినరోజు సందర్భంగా స్వామివారిని దర్శించుకోవడం చాలా సంతోషాన్ని కలిగిస్తుందని స్వామివారి ని దర్శించుకుంటూ నా యొక్క గ్రామం నా గ్రామ ప్రజలు అందరు బాగుండాలి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు పోవడం కోసం అహర్నిశలు కృషి చేస్తానని స్వామి వారి దీవెనలు తీసుకోవడం జరిగిందని ఆయన అన్నారు ఈ సందర్భంగా ఈరోజు నాకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియపరచిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నానని ఆయన తెలిపారు



# వైకుంఠధామం సుందరీకరణకు శ్రీకారం!!

## నాగిరెడ్డిపల్లి స్మశాన వాటికలో మొక్కల నాటకం

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 24 (రిపబ్లిక్ న్యూస్)**

సంగారెడ్డి.జిల్లా కోహీర్ మండలం నాగిరెడ్డిపల్లి గ్రామంలోని వైకుంఠధామం స్మశాన వాటికలో గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. స్మశాన వాటికను పరిశుభ్రంగా, పచ్చదనంతో తీర్చిదిద్దే లక్ష్యంతో అనవసరమైన పిచ్చి మొక్కలను తొలగించి, విశాలమైన ప్రదేశంలో వివిధ రకాల మొక్కలను నాటారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ, వైకుంఠధామం పరిశుభ్రంగా, పచ్చదనంతో ఉంటే గ్రామానికి మంచి వాతావరణం ఏర్పడటంతో పాటు అందరికీ ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. గ్రామ అభివృద్ధిలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలను సంరక్షించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొని మొక్కలు నాటి వాటి సంరక్షణకు కృషి చేయాలని ప్రతిజ్ఞ చేశారు.





# కల్లూరు 35 వ వార్డు చింతల ముని నగర్ గని గుంతలు శివప్ప నగర్ లో 70 లక్షల సిసి రోడ్డు నిర్మాణం

## పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి భూమి పూజ

**కల్లూరు ప్రతినిధి,**

**ఆగస్టు 24 (రిపబ్లిక్ న్యూస్)**

సోమవారం రోజు కల్లూరు అర్బన్ 35 వ వార్డ్ లో చింతల ముని నగర్,గనిగుంతలు,శివప్ప నగర్ లలో 70 లక్షల రూపాయలతో సీసీ రోడ్ల నిర్మాణం కు పాణ్యం నియోజకవర్గం ఎమ్మెల్యే మరియు టిడిపి నంద్యాల జిల్లా అధ్యక్షురాలు గౌరు చరిత రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని భూమి పూజ చేశారు,అనంతరం 35,32 వార్డ్ లలో ఇంటింటికి తిరిగి ప్రజలకు కూటమి ప్రభుత్వం అందజేసే సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు,ఈ కార్యక్రమంలో రవి ప్రకాశ్ రెడ్డి, టైలర్ నాగరాజు, ఎన్వీ రామకృష్ణ,మైనారిటీ అధ్యక్షుడు ఎస్ ఫిరోజ్,తెలుగు యువత అధ్యక్షుడు జవ్వాజి గంగాధర్ గౌడ్,ఖాజా బందే నవాజ్, మురళి గౌడ్,సులేమాన్,ఏళ్ల నాగన్న,రమేష్, డిష్ మధు,మరియు కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు,మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు



# మర్రిమాకులపల్లిలో ఘనంగా ఐఏఎస్ మునివెంకటప్ప వర్ధంతి



**చౌడేపల్లి ప్రతినిధి ఆగస్టు 24 రిపబ్లిక్ న్యూస్** మండలంలోని మర్రిమాకులపల్లి ఉన్నత పాఠశాలలో రిటైర్డ్ ఐఏఎస్ అధికారి టి. మునివెంకటప్ప వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాదముని నాయుడు అధ్యక్షత వహించి సభను సమర్థవంతంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా పలువురు ప్రముఖులు ముఖ్య అతిథులుగా హాజరై మునివెంకటప్ప చిత్రపటానికి నివాళులర్పించి ఆయన సేవలను స్మరించుకున్నారు. రిటైర్డ్ ప్రొఫెసర్ వెంకట్ రెడ్డి గౌతమి ఐఎఫ్ఎస్ (రిటైర్డ్) సహన సామాజిక కార్యకర్త, యునైటెడ్ కింగ్‌డమ్ రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్ రెడ్డెప్ప, కూరపర్తి శ్రీనివాసులు, డిష్ సూరి , నరసింహులు ప్రసంగిస్తూ మునివెంకటప్ప ఉన్నత ఆశయాలను, జీవిత పాఠాలను విద్యార్థులకు వివరిస్తూ ప్రసంగించారు. మునివెంకటప్ప అట్టడుగు దళిత వర్గం నుంచి వచ్చి, స్వయంకృషితో అత్యున్నత ఐఏఎస్ స్థాయికి ఎదిగారని కొనియాడారు.ప్రభుత్వంలో ఎన్నో కీలక బాధ్యతలను స్వీకరించి, సమాజానికి నీతి, నిజాయతీలతో సేవలు అందించారని పేర్కొన్నారు. విద్యార్థులు ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఏడాది గడిచినా కొలిక్కిరాని బోయకొండ ఆలయ చైర్మన్ నియామకం

## నామినేషన్ వేసి ఏడాది.. ఇంకా అందని నియామక పత్రాలు

**చౌడేపల్లి ప్రతినిధి ఆగస్టు 24 రిపబ్లిక్ న్యూస్**



పుంగనూరు నియోజకవర్గం చౌడేపల్లి మండలం దిగువపల్లిలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ బోయకొండ గంగమ్మ ఆలయ పాలకమండలి చైర్మన్ నియామకం వ్యవహారం ఏడాది గడుస్తున్నా కొలిక్కి రాకపోవడంపై భక్తులు, స్థానిక నాయకులు, ఆశావహుల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. 2025 ఆగస్టులో ఆలయ చైర్మన్ పదవికి ఆశావహులు నామినేషన్లు దాఖలు చేసిన విషయం తెలిసిందే. అదే సమయంలో ఆలయ పాలకమండలి నియామకంపై రాజకీయ వర్గాల్లో తీవ్ర పోటీ నెలకొంది. అయితే నామినేషన్లు స్వీకరించి ఏడాది సమీపిస్తున్నా తుది నిర్ణయం తీసుకోకపోవడంతో అసలు నియామక పత్రాలు ఎప్పుడు వస్తాయనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.ఇదిలా ఉండగా, బోయకొండ ఆలయ చైర్మన్ పదవిని తమ సామాజిక వర్గానికి కేటాయించాలని వివిధ సంఘాలు ఇప్పటికే డిమాండ్లు చేస్తున్నాయి. 2025లో వాల్మీకి మహాసేన కూడా చైర్మన్ పదవిని వాల్మీకి/బోయలకు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరింది.మరోవైపు 2025 ఆగస్టులో దేవాదాయ శాఖ బోయకొండ గంగమ్మ దేవస్థానం ధర్మకర్తల మండలి నియామకానికి దరఖాస్తులను ఆహ్వానిస్తూ నోటిఫికేషన్ జారీ చేసింది.ఏడాది కాలంగా సాగుతున్న జాప్యానికి తెరదించి, అర్హత కలిగిన వ్యక్తిని చైర్మన్‌గా నియమించి ఆలయ పాలనకు స్పష్టత ఇవ్వాలని భక్తులు, స్థానికులు కోరుతున్నారు. ప్రభుత్వం ఇకనైనా నిర్ణయం తీసుకుని నియామక పత్రాలు జారీ చేస్తుందా? లేక మరింత కాలం వేచి చూడాల్సి వస్తుందా? అనేది స్థానికులు అంటున్నారు..

# జాతీయ స్థాయి రోప్ స్కిప్పింగ్ పోటీలకు చిప్పగిరి విద్యార్థుల ఎంపిక

## అభినందించిన కరస్పాండెంట్ కిష్టపడు యూసుఫ్, ప్రధానోపాధ్యాయుడు చంద్రమోహన్

**చిప్పగిరి, ఆగస్టు, 24 (రిపబ్లిక్ న్యూస్)**



కర్నూలు జిల్లా చిప్పగిరి మండలంలోని విజయ విఠల ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు తిరుపతి జిల్లాలోని రేణిగుంట్లలో నిర్వహించిన రాష్ట్రస్థాయి రోప్ స్కిప్పింగ్ పోటీల్లో సత్తాచాటి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. తిరుపతి జిల్లా రేణిగుంటలోని ఆక్స్‌ఫర్డ్ స్కూల్‌లో నిర్వహించిన 9వ ఐఆర్ఎస్ఎఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయి రోప్ స్కిప్పింగ్ ఛాంపియన్‌షిప్2026లో విద్యార్థులు ప్రతిభ కనబరిచారు.వివిధ వయో విభాగాల్లో జరిగిన పోటీల్లో విజయ విఠల పాఠశాల విద్యార్థులు మొత్తం 9 పతకాలు సాధించారు. ఇందులో 5 వెండి, 4 కాంస్య పతకాలు ఉన్నాయి. రాష్ట్రస్థాయి పోటీల్లో కనబరిచిన ప్రతిభ ఆధారంగా ఆర్.సౌమిత, జి.శ్రావ్యప్రియ, జి.జతిన్, జి.మోహిత్, కె.కార్తీక్, ఆర్.సిద్ధు, డి.ధనుష్ జమ్మూ కాశ్మీర్‌లోని శ్రీనగర్‌లో జరగనున్న జాతీయ స్థాయి రోప్ స్కిప్పింగ్ పోటీలకు ఎంపికయ్యారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కిష్టపాడు యూసుఫ్, ప్రధానోపాధ్యాయుడు చంద్రమోహన్ మాట్లాడుతూ విద్యార్థులు రాష్ట్రస్థాయిలో సాధించిన విజయం పాఠశాలకు గర్వకారణమన్నారు. చదువుతో పాటు క్రీడల్లోనూ విద్యార్థుల ప్రతిభను వెలికితీసేందుకు పాఠశాల యాజమాన్యం పూర్తి ప్రోత్సాహం అందిస్తుందని తెలిపారు.జాతీయ స్థాయి పోటీల్లోనూ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలకు, చిప్పగిరి మండలానికి, కర్నూలు జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థులను ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు అభినందించారు.

# విద్యార్థులు లక్ష్యసాధన దిశగా కష్టపడి చదవాలి.

## మీ సమస్యలను భయపడకుండా తల్లిదండ్రులకు లేదా ఉపాధ్యాయులకు, అధికారులకు తెలియజేయాలి



**పాణ్యం ప్రతినిధి ఆగస్టు 24 ( ప్రజా రిపబ్లిక్ న్యూస్),** పాణ్యం పోలీస్ స్టేషన్ పరిధిలోని సుగాలిమెట్ట గ్రామం వద్ద ఉన్న కస్తూరిబా గాంధీ బాలికల రెసిడెన్షియల్ స్కూల్‌ను ఎస్పీ సునీల్ షోరాణ్, సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులతో జిల్లా ఎస్పీ ఆత్మీయంగా ముచ్చటించి, వారి చదువు, విద్యా ప్రగతి, భవిష్యత్ లక్ష్యాల గురించి అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులతో కొంత సమయం గడిపిన జిల్లా ఎస్పీ వారి ఆశయాలు, భవిష్యత్తులో ఏ రంగంలో స్థిరపడాలనుకుంటున్నారనే విషయాలపై చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ విద్యార్థులను ఉద్దేశించి ప్రేరణాత్మకంగా ప్రసంగిస్తూ, జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలంటే విద్యే ప్రధాన ఆయుధం. క్రమశిక్షణతో చదువుకోవడంతో పాటు సమయాన్ని సద్వినియోగం చేసుకుని, ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకు సాగాలి అని సూచించారు.విద్యార్థులు ఎదురయ్యే చిన్న చిన్న ఇబ్బందులు, వైఫల్యాలకు నిరుత్సాహపడకుండా వాటిని విజయానికి మెట్లుగా భావించాలని తెలిపారు. ప్రతి విద్యార్థిలోనూ ప్రత్యేకమైన ప్రతిభ ఉంటుందని, ఆ ప్రతిభను గుర్తించి సరైన దిశలో అభివృద్ధి చేసుకోవాలని సూచించారు.చదువుతో పాటు మంచి నడవడి, క్రమశిక్షణ, సమయపాలన, పెద్దల పట్ల గౌరవం, సమాజం పట్ల బాధ్యత వంటి విలువలను అలవర్చుకోవాలని ఎస్పీ చెప్పారు. ఉపాధ్యాయులు అందిస్తున్న మార్గదర్శకాలను సద్వినియోగం చేసుకుని విద్యలో ఉన్నత ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.మీ భవిష్యత్తును మీరే నిర్మించుకోవాలి. నేడు మీరు చేసే కృషి, రేపటి మీ విజయానికి పునాది అవుతుంది. విద్యార్థులు ఎలాంటి సందేహాలు లేదా సమస్యలు ఉన్నా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు పాణ్యం ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి సబ్ ఇన్స్పెక్టర్ నరేంద్ర కుమార్ రెడ్డి , కస్తూరిబా పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# ఒక డ్రైవర్ ప్రాణం పోయాడానికి, మరో డ్రైవర్ ప్రాణం తీయడం మంచిదేనా

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 24 ( రిపబ్లిక్ న్యూస్)**



డిస్టిక్ ఆటో సమస్య తీర్చడానికి మీకు మరో మార్గం కనబడలేదా - ఈ విషయం మీద మాలాంటి వాళ్లతో మాట్లాడాలని కూడా మీకు అనిపించలేదా వెంటనే డిస్ట్రిక్ ఆటో సమస్య మీద ఆటో యూనియన్ సంఘాలు ఏవైతే ఉన్నాయో పునర్ ఆలోచన చేసి అందరికీ న్యాయం జరిగే విధంగా పరిష్కారం వెతకండి.అంతేకానీ ఒక డ్రైవర్ ప్రాణం కాపాడడానికి,మరో డ్రైవర్ ప్రాణం తీయకండి ఉదా. ఒకటి రెండు సమస్యలు చెప్తా వినండి రంగారెడ్డి సంగారెడ్డి మెదక్ మేడ్చల్ ఇలాంటి జిల్లాల నుండి హైదరాబాదులో ఉన్న అపోలో గాంధీ నిమ్స్ హాస్పటల్ లాంటిది ఎమర్జెన్సీ కేసులు రాత్రనకా పగలనకా తీసుకపోవాల్సి వస్తుంది మరి ఆ పేషెంట్లను తీసుకపోవడానికి సమయానికి బస్సు రాదు అంబులెన్స్ రాదు. ఎమర్జెన్సీగా ఆటోనే వెళ్తది. ఆ ప్రాంతా హాస్పిటల్ కి తీసుకెళ్లి వాళ్ళ ప్రాణాలను కాపాడుతుంది.ఇలాంటివి చెప్పుకుంటూ పోతే చాలా ఎమర్జెన్సీ సర్వీసులు ఆటో ఇస్తున్నది. మరి దీనికి విరుద్ధంగా మీరు తీర్మానం చేసినట్లు మాకు తెలిసింది. ఒక సమస్య పరిష్కారం చేయడానికి మరో సమస్యను సృష్టించొద్దు. ఇద్దరికి న్యాయం జరిగే విధంగా చూడాలి అదే పెద్ద మనుషుల లక్షణం.ఈ విషయం మీద మీరు పునర్ ఆలోచన చేసి అందరికీ న్యాయం జరిగే విధంగా చూడండని పటాన్చెరు లోని తెలంగాణ రాష్ట్ర ఆటో యూనియన్ల జేపీసీ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్కే దస్తగిరి (చోటు) మాట్లాడుతూ అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుగుడాల సాయిలు, ఎండి ఖాదర్, జార్జ్, రఫీ,రామస్వామి, రమేష్, రాజు, నాయక్, నర్సింలు, సురేష్ తదితరులు ఆటో డ్రైవర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# రిజర్వేషన్ హటావో ఉద్యమం తప్పు

## కుల వివక్ష అంతరించే వరకు రిజర్వేషన్లు కొనసాగాలి: మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు కేదార్‌నాథ్ మాదరాపు

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 24)**

రిజర్వేషన్లను తొలగించాలంటూ జరుగుతున్న "రిజర్వేషన్ హటావో" ఉద్యమాన్ని మాల మహానాడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు కేదార్‌నాథ్ మాదరాపు తీవ్రంగా ఖండించారు. రిజర్వేషన్లు ఎవరికైనా ఉచితంగా అందించే రాయితీలు కావని, శతాబ్దాలుగా కొనసాగిన కుల వివక్ష, సామాజిక అసమానతలకు రాజ్యాంగబద్ధమైన పరిష్కారంలో భాగంగా వాటిని ఏర్పాటు చేశారని పేర్కొన్నారు.



కుల వివక్ష కొనసాగుతున్నంతకాలం రిజర్వేషన్లు కొనసాగాల్సిందేనని కేదార్‌నాథ్ మాదరాపు స్పష్టం చేశారు. వివక్ష లేని సమాజం ఏర్పడిన రోజునే రిజర్వేషన్ల అవసరంపై చర్చించే నైతిక హక్కు సమాజానికి ఉంటుందని అన్నారు.కులం ఆధారంగా తరతరాలుగా విద్య, ఉద్యోగాలు, భూమి, ఆర్థిక అవకాశాలు, సామాజిక గౌరవం వంటి రంగాల్లో ఎదురైన వివక్షను విస్మరించి కేవలం రిజర్వేషన్లను మాత్రమే ప్రశ్నించడం సమాజ వాస్తవాలను వక్రీకరించడమేనని ఆయన అన్నారు.

రిజర్వేషన్లపై అభ్యంతరం వ్యక్తం చేసే వారు ముందుగా కుల వివక్ష పూర్తిగా అంతరించిందని నిరూపించాలని డిమాండ్ చేశారు. పాఠశాల నుంచి ఉద్యోగాల వరకు, గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు కుల ఆధారిత వివక్ష, అంటరానితనం, సామాజిక బహిష్కరణ, అవకాశాల అసమానత పూర్తిగా తొలగినప్పుడే రిజర్వేషన్లపై పునరాలోచనకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు."రిజర్వేషన్‌ను తొలగించడం కాదు.. వివక్షను తొలగించాలి. రిజర్వేషన్లపై పోరాటం చేసే ముందు కుల వివక్షపై పోరాటం చేయాలి" అని కేదార్‌నాథ్ మాదరాపు అన్నారు.

రిజర్వేషన్లు సామాజిక న్యాయం సాధించే ప్రక్రియలో ఒక సాధనం మాత్రమేనని, అవి అంతిమ పరిష్కారం కాదని తెలిపారు. సమాజంలో సమానత్వం, నాణ్యమైన విద్య, ఆర్థిక అవకాశాలు, భూమి, ఉపాధిలో సమాన ప్రాతినిధ్యం కల్పించడంతో పాటు కుల వివక్షపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కలలు కన్న సమానత్వ భారతదేశాన్ని నిర్మించాలంటే రాజ్యాంగాన్ని బలహీనపరచడం కాకుండా రాజ్యాంగ విలువలను మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. రిజర్వేషన్లను రద్దు చేయాలని నినదించే ముందు కుల వివక్షను రద్దు చేయాలని కోరారు.

రిజర్వేషన్లపై తప్పుడు ప్రచారం చేస్తూ వివిధ సామాజిక వర్గాల మధ్య విద్వేషాలను రెచ్చగొట్టే ప్రయత్నాలను తిప్పికొట్టాలని, అణగారిన వర్గాల రాజ్యాంగ హక్కులను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు కేదార్‌నాథ్ మాదరాపు పిలుపునిచ్చారు.

# అర్జీదారుల సమస్యలను సంతృప్తికరంగా పరిష్కరించాలి

**పీజీఆర్ఎస్ అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించాలి**

**రీ-ఓపెన్, ఇంప్రాపర్ రెడ్రెసల్ కేసులను పూర్తిగా తగ్గించాలి**

**జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి ఆదేశం**

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 24)**

అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను క్షుణ్ణంగా తెలుసుకుని సంతృప్తికరంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి అధికారులను ఆదేశించారు.

కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)లో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల వినతులను జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి, జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ స్వీకరించారు.





ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుంచి స్వీకరించే ప్రతి అర్జీని అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, సమస్యకు సంబంధించిన వాస్తవాలను నిర్ధారించుకోవాలన్నారు. అర్జీదారులకు స్పష్టమైన ఎండార్స్‌మెంట్ అందిస్తూ, నిర్ణీత గడువులోగా సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

ప్రత్యేకంగా భూసమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి వాస్తవ పరిస్థితులను తెలుసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఇప్పటికే పరిష్కరించినప్పటికీ తిరిగి 'రీ-ఓపెన్' అవుతున్న కేసులపై ప్రత్యేక దృష్టి సారించి, వాటికి శాశ్వత పరిష్కారం చూపాలని సూచించారు. వివిధ శాఖల్లో పెండింగ్‌లో ఉన్న అర్జీలను త్వరితగతిన పరిష్కరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.

పీజీఆర్ఎస్‌లో నమోదవుతున్న 'రీ-ఓపెన్', 'ఇంప్రాపర్ రెడ్రెసల్' కేసుల సంఖ్యను పూర్తిగా తగ్గించేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. అర్జీదారుల సమస్యలకు నాణ్యమైన పరిష్కారం అందించి, వారు సంతృప్తి చెందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, డీఆర్వో సి. వెంకట నారాయణమ్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు అనురాధ, శివ ప్రసాద్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడ సాంకేతిక నిపుణులు.. బండి ఆత్మకూరులో పర్యటన

## క్షేత్రస్థాయిలో పంట పొలాలు పరిశీలించిన ఏపీఏఐఎంఎస్ బృందం

**బండి ఆత్మకూరు, ఆగస్టు 24,( రిపబ్లిక్ న్యూస్):-**



విజయవాడకు చెందిన వాస్సర్ ల్యాబ్ ఏపీ ఏఐఎంఎస్ సాంకేతిక నిపుణుల బృందం బండి ఆత్మకూరు మండలంలో పర్యటించింది. సోమవారం స్థానిక మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ ఆధ్వర్యంలో విజయవాడకు చెందిన వాస్సర్ ల్యాబ్ బృందం సభ్యులు అయినటువంటి సాయి చరణ్, తిరుపతి ,సుమన్ లు మండలంలోని ఏ.కోడూరు, భోజనం, ఈర్నపాడు, పరమటూరు తదితర గ్రామాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి పంట పొలాలు పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఏపీఏఐఎంఎస్ యాప్ ద్వారా రైతులకు అందిస్తున్న వాతావరణ సూచనలు, తుఫాను, కరువు హెచ్చరికలు పై రైతులతో ఆరా తీసి ల్యాబ్ పనితీరును అడిగి తెలుసుకున్నారు. అయితే ఈయాప్ ద్వారా రైతులు పంట ఆరోగ్య స్థితి చేపట్టాల్సిన యాజమాన్య పద్ధతులపై సమాచారం తెలుసుకోవచ్చన్నారు. కాగా క్షేత్రస్థాయిలో పంట పొలాలు పరిశీలించిన సాంకేతిక నిపుణులు వ్యవసాయ శాఖ ద్వారా అందుతున్న వాతావరణ సందేశాలు,పంట స్థితిగతులపై రైతులకు అవగాహన కల్పించి వాటికి చేపట్టాల్సిన యాజమాన్య పద్ధతులను యాప్ ద్వారా ఎప్పటికప్పుడు తెలియజేస్తామని రైతులకు సూచించారు. తాము క్షేత్రస్థాయిలో పర్యటించిన సందర్భంగా ఎదురైన పరిస్థితులు, వాస్తవ స్థితిగతులను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారి వెంట ఏఈఓ లక్ష్మయ్య, వ్యవసాయ విస్తరణ సిబ్బంది శ్రీనివాసరెడ్డి, రామకృష్ణ ,అంజలి తదితరులు పాల్గొన్నారు.

# రీ సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలి

## బుధవారం నాటికి మ్యుటేషన్‌లో 'బియాండ్ ఎస్ఎల్ఏ' పెండింగ్‌లు లేకుండా చూడాలి -జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 24)**

రీ సర్వే కార్యక్రమంలో ఫేజ్5 కింద జరుగుతున్న గ్రౌండ్ ట్రూథింగ్ ప్రక్రియను వేగవంతం చేసి, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి రెవెన్యూ, రీ సర్వే, ఎన్నికల అంశాలపై జిల్లా, మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జాయింట్ కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుధవారం సీసీఎల్ఏ ఆధ్వర్యంలో అన్ని రెవెన్యూ అంశాలపై సమీక్ష జరగనున్న నేపథ్యంలో మ్యుటేషన్‌కు సంబంధించి ఎస్ ఎల్ఏ గడువు దాటి పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులన్నింటినీ వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. బుధవారం నాటికి సాంకేతిక సమస్యలున్న కేసులు మినహా ఎలాంటి 'బియాండ్ ఎస్ఎల్ఏ' పెండింగ్‌లు లేకుండా చూడాలన్నారు.ఓర్వకల్లు మండలంలో 13 మ్యుటేషన్ కేసుల్లో 6 కేసులకు నోటీసులు ఇవ్వకపోవడం, 2 కేసుల్లో ఫీల్డ్ విజిట్ జరగకపోవడం, 3 కేసుల్లో ప్రాసెసింగ్ పూర్తి కాకపోవడంపై సంబంధిత అధికారులను అప్రమత్తం చేశారు. కృష్ణగిరి మండలంలోని 10 కేసుల్లో నోటీసులు, ఫీల్డ్ విజిట్, ప్రాసెసింగ్‌కు సంబంధించిన వివరాలను వీఆర్వోలతో రీ-వెరిఫై చేసి రీ-రిపోర్ట్ సమర్పించాలని ఆదేశించారు.పెద్దకడుబూరు మండలంలో ఆగస్టులో నిర్వహించిన 7 మ్యుటేషన్లలో 2 కేసులకు నోటీసులు



ఇవ్వకపోవడం, ఎంక్వైరీ నిర్వహించకపోవడం, ప్రొసీడింగ్స్ జారీ వంటి అంశాలపై సంబంధిత అధికారులతో మరోసారి సమీక్షించి, నిబంధనల ప్రకారం ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు.ఆన్‌లైన్ రెవెన్యూ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌లో ఆర్ఓఆర్ (రికార్డ్ ఆఫ్ రైట్స్)కు సంబంధించిన ఫిర్యాదులను సమగ్రంగా నమోదు చేసి, నిర్ణీత ప్రక్రియ మేరకు పరిష్కరించాలని తెలిపారు. ప్రతి ఆర్ఓఆర్ కేసును ఓఆర్ఎంఎస్లో నమోదు చేసి, కేసు అడ్మిషన్, నోటీసుల జారీ, విచారణ, ఫైనల్ హియరింగ్, ఉత్తర్వుల జారీ, డిస్పోజల్ వరకు అన్ని దశలను పూర్తి చేయాలని ఆదేశించారు.రీ సర్వే ఫేజ్5లో గ్రౌండ్ ట్రూథింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ స్పష్టం చేశారు. కర్నూలు రూరల్, రుద్రవరం, కోడుమూరు, కౌతాళం తదితర ప్రాంతాల్లో గ్రౌండ్ ట్రూథింగ్ పూర్తయినప్పటికీ సంబంధిత లాగిన్లలో ప్రక్రియను పూర్తి చేయడంలో జాప్యం జరుగుతోందని, వెంటనే ఆ ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. ఫేజ్4లో పెండింగ్‌లో ఉన్న గ్రామాల్లో మిగిలిన ప్రక్రియలను త్వరితగతిన పూర్తి చేసి తదుపరి దశకు పంపించాలని ఆదేశించారు.సాగులో ఉన్న భూముల విషయంలో క్షేత్రస్థాయి వాస్తవ పరిస్థితులను పరిశీలించకుండా యథాతథంగా నమోదు చేస్తే భవిష్యత్తులో భూవివాదాలకు దారితీసే అవకాశం ఉందని జాయింట్ కలెక్టర్ పేర్కొన్నారు. అందువల్ల గ్రౌండ్ ట్రూథింగ్ దశలోనే వాస్తవ పరిస్థితులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, ఎలాంటి వివాదాలకు అవకాశం లేకుండా రికార్డులను సరిచేయాలని సూచించారు. 22ఏకు సంబంధించిన పెండింగ్ కేసులను కూడా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు.స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సార్)లో భాగంగా నోటీసుల పంపిణీకి సంబంధించి పెండింగ్‌లో ఉన్న వాటిని పరిష్కరించాలని, విచారణకు సంబంధించిన కేసులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఫారమ్‌లు6, 7, 8కు సంబంధించిన పెండింగ్ దరఖాస్తులను కూడా త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు.వీడియో కాన్ఫరెన్స్‌లో డిఆర్ఓ సి. వెంకట నారాయణమ్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సునీత, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, ఆదోని ఆర్డీఓ అరుణ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థులు ఎంపిక

**బి కే ఎస్ / సిద్ధరాంపురం, ఆగస్టు 24,(రిపబ్లిక్ న్యూస్ ):** జడ్పీ హైస్కూల్ సిద్ధరాంపురం 10వ తరగతి విద్యార్థులు రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికయ్యారు. మార్కాపురంలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి సబ్ జూనియర్స్ బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు పాఠశాలకు చెందిన నందిని, జూనియర్స్ విభాగానికి సాయిశ్రీ ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నీరజ్ తెలిపారు.



సాయిశ్రీ



నందిని

పాఠశాల స్థాయి నుంచి జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. క్రీడలతో విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, పోటీతత్వ స్ఫూర్తి పెంపొందుతాయని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన నందిని, సాయిశ్రీలను పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ నాగరాజుతో పాటు ఉపాధ్యాయులు నాగేంద్ర ప్రసాద్, కోటప్ప, ఆదినారాయణ, బాలకృష్ణ, కమల, మధుబాల, ఉమాబాయి తదితరులు అభినందించారు. తోటి విద్యార్థులు కూడా వారిని అభినందిస్తూ రాబోయే రాష్ట్రస్థాయి టోర్నమెంట్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## కర్నూలు బళ్లారి చౌరస్తాఆంజనేయస్వామి ఆలయం వెనుక రోడ్డు నిర్మాణం..

# మంత్రిటీజీ భరత్ గుప్తాకు అభినందనలు

## -టిడిపి సీనియర్ నాయకులు మాజీ సొసైటీ చైర్మన్ మల్లెల పుల్లారెడ్డి






**కర్నూలు ప్రతినిధి, ఆగస్టు 24 (రిపబ్లిక్ న్యూస్)**

కర్నూలుబళ్లారి చౌరస్తాఆంజనేయస్వామి ఆలయం వెనుక రోడ్డు నిర్మాణం. మంత్రి టీజీ భరత్ గుప్తాకు అభినందనలు,కర్నూలు బళ్లారి రోడ్డు నుంచి బస్టాండ్‌కు వెళ్లే మార్గంలోఆంజనేయస్వామి ఆలయం వెనుక రోడ్డు నిర్మాణం చేపట్టిన మంత్రిటీజీ భరత్ గుప్తకు సీనియర్ టీడీపీ నాయకులు, మాజీ సొసైటీ చైర్మన్ మల్లెల పుల్లారెడ్డి అభినందనలు తెలిపారు. ప్రజల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా రోడ్డు నిర్మాణం చేపట్టడం ఎంతో అభినందనీయమన్నారు,.రోడ్డు ప్రారంభంతో కర్నూలు నగర ప్రజలకు ట్రాఫిక్ నుంచి ఉపశమనం కలిగిందని ఆనందం వ్యక్తం చేశారు ఎన్నో ప్రభుత్వాలు మారిన కర్నూలు నుంచిఎంతోమంది మంత్రులు ఎమ్మెల్యేలు పరిపాలించినప్పటికీ, ట్రాఫిక్ మీద దృష్టి పెట్టలేదు అన్నారు, అందుకు భిన్నంగా మంత్రి టీజీ భరత్ గుప్త నగర ప్రజలు పడుతున్న అస్తవ్యతలను గమనించిన మంత్రి భరత్ గుప్త ఈ రోడ్డు నిర్మాణం చేరవేగంగా పనులు చేపట్టి ప్రారంభించిన 6 నెలలకే ప్రజలకు ట్రాఫిక్ ఎంతో తగ్గిందని అన్నారు, మరియు బుధవారం పేట పెట్రోల్ బంకు పక్కన మసీదు రోడ్డు కూడా వెడల్పు చేసిన ఘనత మంత్రి టీజీ భరత్ గుప్త కు దక్కిందని అన్నారు ఇలాంటి పనులు టీజీ భరత్ ఎన్నో చేశారని వారు పేర్కొన్నారు ప్రజలకు ఇబ్బంది లేకుండా వాహనదారులకు ట్రాఫిక్ లేకుండా అందుబాటులోకి తెచ్చిన మంత్రి టీజీభరత్ గుప్త కి మున్సిపల్ కమిషనర్ కి కాంట్రాక్టర్ కి ప్రత్యేకంగా టిడిపి సీనియర్ నాయకులు సొసైటీ మాజీ చైర్మన్ మల్లెల పుల్లారెడ్డి ప్రత్యేకత ధన్యవాదాలు తెలిపారు.

# కేసు కెనాల్ వెంబడి శివాలయం దగ్గర నుండి జోలపురం వెళ్లే ప్రాంతంలో గణేష్ నగర్2 కాలనీ మంచినీటి సమస్యను పరిష్కరించాలి

## డిప్యూటీ కమిషనర్ కు వినతి పత్రం ఇచ్చిన భారత కమ్యూనిస్టు పార్టీ నగర సహాయ కార్యదర్శ దంభోళంశ్రీనివాసులు

**కర్నూలు ప్రతినిధి, ఆగస్టు 24 (రిపబ్లిక్ న్యూస్)**

కర్నూలు నగరంలో (కేసు కెనాల్ వెంబడి) శివాలయం దగ్గర నుండి జోలపురం వెళ్లే ప్రాంతంలో గణేష్ నగర్ 2 కాలనీలలో మంచినీటి సమస్యను పరిష్కరించాలని డిప్యూటీ కమిషనర్ కు భారత కమ్యూనిస్టు పార్టీ కర్నూల్ నగర సహాయ కార్యదర్శి దంభోళంశ్రీనివాసరావు నగర సమితి ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది ,19 వ వార్డు పరిధిలోని ఫోర్త్ క్లాస్ ఎంప్లాయిస్ యూనియన్ కాలనీ నందు దాదాపు 70 కుటుంబాల వారికి 15 రోజుల నుండి మంచినీళ్లు రాక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తక్షణం సమస్యను పరిష్కరించాలని కోరుతూ సిపిఐ నగర సమితి ఆధ్వర్యంలో సోమవారం రోజు కర్నూలు మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ గారికి ఈ సందర్భంగా సిపిఐ నగర సహాయ కార్యదర్శి దంభోళంశ్రీనివాసరావు



19వ వార్డు ఇంచార్జ్ యూ భద్రకుమార్ వివరిస్తూ గత అనేక సంవత్సరాలుగా 19 వార్డు పరిధిలో గణేష్ నగర్ 2 నందు మంచినీటి సమస్య తీవ్రంగా ఉందని సమస్య పరిష్కారానికి రెండవ సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ నిర్మాణాన్ని తక్షణం చేపట్టాలని సిపిఐ పార్టీగా అనేక దఫాలుగా ఆందోళనలు నిర్వహిస్తున్నప్పటికీ పాలకులు గానీ సంబంధిత అధికారులు గానీ స్పందించకపోవడం వల్ల నగర ప్రజలు మంచి ఎద్దడినిఎదుర్కొంటున్నారని వారన్నారు, మున్సిపల్ అధికారులు పన్నులు వేయటం లో ఉన్న శ్రద్ధ పనులు చేయడంలో లేదని విమర్శించారు వార్డు ప్రజలు గుక్కెడు నీళ్ల కోసం పడిగాపులు కాస్తున్నారని మరికొందరు తమ పనులను సైతం మానుకుంటున్నారనివారు తెలిపారు ఇప్పటికైనా అధికారులు తక్షణం స్పందించాలని మంచినీటి సమస్యతో ఇబ్బంది పడుతున్న కాలనీవాసులకు దాహార్తిని తీర్చాలని వారి డిమాండ్ చేశారు డిప్యూటీ కమిషనర్ హామీ 19వ వార్డులో నెలకొన్న మంచినీటి సమస్య తక్షణం పరిష్కారం చేస్తామని భవిష్యత్తులో నీటి సమస్య తలెత్తకుండా తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు వినతి పత్రం ఇచ్చిన వారిలో స్థానిక వార్డు ప్రజలు రామచంద్ర శ్రీనివాసులు రమేష్ నాగరాజు మద్దిలేటి తదితరులు ఉన్నారు

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888



# స్వచ్ఛంద సేవలో సామాజిక కార్యకర్త

## భక్తుల రద్దీని అదుపు చేసిన ఏనుగు వెంకట్ రెడ్డి



**మల్లాపూర్ ఆగస్టు 24 (రిపబ్లిక్ న్యూస్)**

మల్లాపూర్ మండల కేంద్రంలో అత్యంత ప్రసిద్ధి చెందిన శ్రీ కనక సోమేశ్వర కొండ పైన శ్రావణ మాసంలో రెండవ సోమవారం రోజున స్వామి వారి దర్శనానికి భక్తుల తాకిడి ఎక్కువైంది. దీంతో సోమేశ్వర కొండకు వెళ్లే దారి వెంబడి భారీగా వాహనాలు నిలిచి పోవడంతో కాలి నడకన వచ్చే భక్తులకు, ద్విచక్ర వాహన దారులకు తీవ్రమైన ఇబ్బందులు కలగడంతో ప్రముఖ సామాజిక కార్యకర్త ఏనుగు వెంకట్ రెడ్డి దారి వెంబడి ఉన్న వాహనాలను క్లియర్ చేయడంతో భక్తుల ఇబ్బందులు తొలగిపోయాయి. దీంతో భక్తులు, కమిటీ సభ్యులు వెంకట్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు..

# వెదురుని నమ్ముకొని అడవిని నమ్మి" బతికె మమ్ములను (మహేంద్ర) మేదర కులస్తులకు "ఆసరా"పెంఛన్ వర్తింపజేయాలి




**రాయికల్ మండలం ఆగస్టు,24( రిపబ్లిక్ న్యూస్)**

వెదురుని నమ్ముకొని అడవులను నమ్మి బతికే మమ్ములను అత్యంత వెనుకబడిన మేదర (మహేంద్ర) కులస్తులను రాష్ట్ర ప్రభుత్వ ఆసరా పింఛన్ పథకంలో చేర్చాలని జగిత్యాల జిల్లా రాయికల్ మండల మహేంద్ర సంఘం అధ్యక్షులు సిలివేరి సురేష్ ప్రభుత్వాన్ని కోరారుసోమవారం రాయికల్ పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజావాణి నోడల్ అధికారి, ఎంపీడీవో బింగి చిరంజీవికి వినతిపత్రం అందజేశారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తరతరాలుగా వెదురును నమ్ముకొని బుట్టలు, గంపలు, చాటలు తయారు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. ప్లాస్టిక్, స్టీల్ వస్తువుల రాకతో తమ వృత్తికి డిమాండ్ తగ్గి రోజుకు రూ.100 నుండి 150 సంపాదించడమే కష్టంగా మారిందన్నారు. అటవీ చట్టాల వల్ల వెదురు సేకరణకు 15-20 కి.మీ నడవాల్సి వస్తోందని, 45 ఏళ్లు దాటిన వృద్ధులు, వికలాంగులు, ఒంటరి మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.గౌడ, చేనేత కులాల తరహాలోనే తమ కులానికి కూడా నెలకు రూ.2016 ఆసరా పింఛన్ మంజూరు చేసి ఆదుకోవాలని, జిల్లా కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని కోరారుఈ కార్యక్రమంలో శనిగరపు రాజనర్సయ్య. ప్రమోద్. రంజిత్. చింత రాజేశం. నరసయ్య. సిలివేరి ప్రశాంత్. శ్రీనివాస్. పిల్లి ప్రతాప్. పాల్గొన్నారు.

# రాయికల్ ప్రజావాణిలో కంటి ఆర్తో సమస్యపై వినతి




**రాయికల్ మండలం ఆగస్టు 24( రిపబ్లిక్ న్యూస్)**

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం వీరాపూర్ గ్రామానికి చెందిన చింత నరసయ్య ప్రజావాణి కార్యక్రమంలో తన ఆరోగ్య సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు, కంటి చూపు మందగించడంతో ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి నుంచి తీసుకొచ్చిన వైద్య నివేదికను ప్రజావాణిలో ఎంపీడీవో చిరంజీవికి అందజేశారు, తనకు కంటి చూపుతో పాటు ఆర్థోపెడిక్ సమస్య కూడా ఉందని వివరించారు, స్పందించిన ఎంపీడీవో రి అసైన్మెంట్ కోసం పంపిస్తామని హామీ ఇచ్చినట్లు నరసయ్య తెలిపారు.

# రాయికల్ నవదుర్గ సేవ సమితి నూతన కమిటీ ఎన్నిక

## అధ్యక్షునిగా శ్రీరాములు సాయికిరణ్ ప్రధాన కార్యదర్శి బుర్ల గోపి



**రాయికల్ మండలం ఆగస్టు,24( రిపబ్లిక్ న్యూస్)**

జగిత్యాల జిల్లా కురాయికల్ పట్టణ నవదుర్గ సేవ సమితి 25వ ( సిల్వర్ జూబ్లీ) ఉత్సవ నూతన కమిటీ కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకోవడం జరిగింది నవదుర్గ సేవ సమితి అధ్యక్షుడుగా శ్రీరాములు సాయికిరణ్, ఉపాధ్యక్షులుగా గొల్లవత్తిని కృష్ణభరత్, ప్రధాన కార్యదర్శి భూర్ల గోపి, కోశాధికారి మోర చైతన్య, ప్రచార కార్యదర్శి మ్యాకల భాను సంయుక్త కార్యదర్శులుగా జోపువార్ మధు,మానాల రాము, సంయుక్త కోశాధికారులు అనుమల్ల సాయికృష్ణ,గట్టు నవీన్, సంయుక్త ప్రచార కార్యదర్శులు,ఆకు నర్సయ్య,రేగొండ వంశీకృష్ణ,నరంశెట్టి మనోజ్,కట్టెకొల రాజుకుమార్,సుంటిగికర్ భరత్,వాసం ఫణిదర్ ఎన్నుకున్నారు కార్యవర్గ సభ్యులుగా ,సిరిపురం రవి,సంగ రాము,వాసం అరుణ్,తోట అన్వేష్,రాదం ధనుంజజయ్, గౌరవ సలహాదారులు గట్టు వినయ్,ముంజ సుజిత్,మాచర్ల మారుతి,బొమ్మకంటి నవీన్,ఎలిగేటి ఆనంద్,సాంబార్ శ్రీధర్,సాంబార్ రంజిత్,రాచకొండ సురేష్,అంకం శ్రీకర్ లు మరియు కార్యవర్గ సభ్యులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటీ మాట్లాడుతూ ఈ సంవత్సరం సిల్వర్ జూబ్లీ కావున 25 వ సంవత్సర నవరాత్రులలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి కార్యక్రమాలు అన్నీ కూడా అంగరంగ వైభవంగా నిర్వహించాలని నూతన కమిటీ నిర్ణయించింది

# అందోల్ ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఎన్నిక

## అసమానతలు లేని సమ సమాజ నిర్మాణానికి, మహాజనుల రాజ్యాధికారానికి సిద్ధం కండి - మైసగల్ల బుచేంద్ర మాదిగ



**అందోల్ నియోజకవర్గ ప్రతినిధి ఆగస్టు 24 ( రిపబ్లిక్ న్యూస్)**

ఎమ్మార్పీఎస్ మాజీ జిల్లా అధ్యక్షులు సంగారెడ్డి మండల కేంద్రమైన అందోల్ లో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి ఆదేశాల మేరకు వి ఎస్ రాజు మాదిగ సంగారెడ్డి జిల్లా ఇన్చార్జ్, మరియు

రామారపూ శ్రీనివాస్ మాదిగ సంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ గారి పర్యవేక్షణలో, పూర్ర సంతోషో మాదిగ,అందోల్ నియోజకవర్గం ఇంచార్జ్ అధ్యక్షతన జరిగిన మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథిగ మైసగల్ల బుచేంద్ర మాదిగ ఎమ్మార్పీఎస్ మాజీ జిల్లా అధ్యక్షులు పాల్గొని మాట్లాడుతూ సమసమాజ నిర్మాణానికి అసమానతలు లేని సమాజ నిర్మాణానికి, భవిష్యత్తు మహాజనుల రాజ్యాధికారానికి పెద్ద ఎత్తున సిద్ధం కావాలని పిలుపునివ్వడం జరిగింది, అలాగే అందోల్ ఎమ్మార్పీఎస్ మండలం కమిటీ ఎన్నుకోవడం జరిగింది.నూతన మండల కమిటీ సభ్యులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారు ఆదేశాల మేరకు గ్రామ కమిటీలు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని వివరించడం జరిగింది.మండల అధ్యక్షుడు, తుడుం మనోహర్ మాదిగఅధికార ప్రతినిధిగా చేన్నగళ్ళ లక్ష్మణ్ మాదిగ,ప్రధాన కార్యదర్శిగా ముప్పారం మహేష్ మాదిగ, ఉపాధ్యక్షులుగా మహిపాల్ మాదిగ కార్యదర్శిగా క్రెనోళ్ళ ప్రవీణ్ మాదిగ,సహాయ కార్యదర్శిగా జైపాల్ మాదిగ, సహయ కార్యదర్శి తుపురం ప్రసాద్ మాదిగ,ఈ కార్యక్రమంలో గంధగళ్ళ వీరయ్య మాదిగ ఎమ్మెస్ పి జిల్లా సీనియర్ నాయకులు, రవి మాదిగ, రమేష్ మాదిగ పాల్గొన్నారు.

# అజ్ఞానాన్ని తొలగించి విజ్ఞానులుగా మార్చే గ్రంథాలయం రాయికల్ పట్టణంలో ఎక్కడుందో తెలియకా!!

## జగిత్యాల జిల్లా ఇంటర్నేషనల్ ఉమెన్ రైట్స్ ప్రొడక్షన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆడెపు రాజమౌళి ఆరోపణ

**రాయికల్ మండలం ఆగస్టు,24( రిపబ్లిక్ న్యూస్)**

గ్రంధాలు దొరికే స్తాలమంటూ దొరికే స్థలం అనేది దాదాపు 60 సంవత్సరాల క్రితం ఏర్పడ్డ గ్రంథాలయం ఇప్పుడు అది ఎక్కడున్నదో తెలియని పరిస్థితి?? అజ్ఞానులు విజ్ఞానం కొరకు ఎంతోమంది పోటీ పరీక్షలకు ఆర్థికంగా లేక పుస్తకాలు కొనే పరిస్థితి లేక గ్రంథాలయాన్ని ఆశ్రయిస్తారు దాదాపు 60 గ్రామాలకు కూడలి అయిన గ్రంథాలయం ఎక్కడుందో తెలియదు దీనిపై రాజకీయ నాయకులు గాని గ్రామ పరిపాలకులు గాని ఇంతవరకు తెలియదు వారి పరిపాలన మీద కూడా ఏది ఎక్కడున్నది అనేది తెలిసే పరిస్థితి లేదు అలాంటిదే జగిత్యాల జిల్లా రాయికల్ ప్రజా గ్రంథాలయాన్ని ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా అనువైన ప్రదేశానికి మార్చి తరలింపు చేసి గ్రంథాలయ అధికారి అందుబాటులో ఉండేటట్లు,తగినన్ని పుస్తకాలు ఏర్పాటు చేయాలని ఇంటర్నేషనల్ ఉమెన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు ఆడపు రాజమౌళి కోరారు

రాయికల్ పట్టణంలో ప్రజా గ్రంథాలయము ఉన్నప్పటికీ అది చాలా చిన్నగా ఉండడంతో పాటు ఎక్కడ ఉందో కూడా చాలామందికి ప్రజలకు తెలియని పరిస్థితి ఉంది దీంతో విద్యార్థులు నిరుద్యోగ యువత వృద్ధులు పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులు మరియు పుస్తక పాఠంపై ఆసక్తి ఉన్న ప్రజలకు గ్రంథాలయ సేవలు పూర్తిస్థాయిలో అందడం లేదనీ ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు ఆడెపు రాజమౌళి ఆవేదన వ్యక్తం చేసారు




ప్రస్తుతం ఉన్న గ్రంధాలయాన్ని ప్రజలందరికీ సులభంగా చేరుకునే ప్రధానమైన అందుబాటులో ఉన్న ప్రదేశానికి చేర్చి విశాలమైన భవనంలో ఏర్పాటు చేయాలని కోరుతున్నాము అలాగే విద్యార్థులు యువత మరియు సాధారణ ప్రజలకు ఉపయోగపడే విధంగా పోటీ పరీక్షలకు పుస్తకాలు విద్యార్థి పుస్తకాలు తెలుగు సాహిత్య పుస్తకాలు దినపత్రికలు వార పత్రికలు మాస పత్రికలు మరియు ఇతర విజ్ఞాన పుస్తకాలను తగినన్ని అందుబాటులో ఉంచాలని ఆడపు రాజమౌళి కోరుతున్నాడు రాయికల్ మున్సిపాలిటీగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో ప్రజలకు ఉపయోగపడే విధంగా గ్రంధాలయాన్ని మరింత అభివృద్ధి పరిచి పట్టణ వాతావరణాన్ని కల్పించాలని, కొత్తగా మండల ప్రజా పరిషత్ కాంప్లెక్స్ నిర్మిస్తున్న గ్రంథాలయం కాంట్రాక్టర్ అలసత్వం వల్ల ఇంతవరకు పూర్తి కాలేదు గ్రంధాలయశీను తొందరలో నిర్మించాలని ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు ఆడెపు రాజమౌళి కోరారు

# రాష్ట్రములో ఆటో డ్రైవర్ల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలి

## ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి సామాజిక భద్రత కల్పించాలి

### -జనసేన పార్టీ జగిత్యాల జిల్లా నేత బెక్కం జనార్ధన్ డిమాండ్






**రాయికల్ మండలం ఆగస్టు,24 ( రిపబ్లిక్ న్యూస్)**

తెలంగాణ రాష్ట్రంలో లక్షలాది కుటుంబాలకు జీవనాధారంగా ఉన్న ఆటో డ్రైవర్ల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని జనసేన పార్టీ జగిత్యాల జిల్లా నేత బెక్కం జనార్ధన్ డిమాండ్ చేశారు.

రోజంతా ఎండ, వానను లెక్కచేయకుండా ప్రజలకు రవాణా సౌకర్యం అందిస్తున్న ఆటో డ్రైవర్లు పెరుగుతున్న ఇంధన ధరలు, వాహన నిర్వహణ ఖర్చులు, పర్మిట్లు, ఇన్సూరెన్స్, ట్యాక్సులు, చలాన్లు, పార్కింగ్ మరియు ఆటో స్టాండ్ల కొరతతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు.

ఆటో డ్రైవర్ అనేది కేవలం ఒక వృత్తి కాదు.. ఒక కుటుంబానికి జీవనాధారం అని ప్రభుత్వం గుర్తించాలని బెక్కం జనార్ధన్ అన్నారు. ఆటో డ్రైవర్ల కోసం ప్రత్యేకంగా "తెలంగాణ ఆటో డ్రైవర్ల సంక్షేమ బోర్డు" ఏర్పాటు చేసి ప్రమాద బీమా, ఆరోగ్య బీమా, పెన్షన్, పిల్లల విద్యా సహాయం, వాహన కొనుగోలుకు సబ్సిడీ, తక్కువ వడ్డీ రుణాలు వంటి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

ప్రతి పట్టణం, మండల కేంద్రంలో అధికారిక ఆటో స్టాండ్లు ఏర్పాటు చేసి డ్రైవర్లకు సరైన పార్కింగ్ సౌకర్యం కల్పించాలని కోరారు. ప్రస్తుత ఇంధన ధరలు, నిర్వహణ ఖర్చులను దృష్టిలో ఉంచుకుని ఆటో మీటర్ చార్జీలను శాస్త్రీయంగా పునఃసమీక్షించాలని అన్నారు.

చిన్నపాటి ఉల్లంఘనలకు విధించే అధిక జరిమానాల విషయంలో ఆటో డ్రైవర్ల ఆర్థిక పరిస్థితిని ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలని, అక్రమ వసూళ్లు మరియు అనవసర వేధింపులకు అడ్డుకట్ట వేయాలని డిమాండ్ చేశారు.ఆటో డ్రైవర్ల ప్రతినిధులతో ప్రభుత్వం వెంటనే సమావేశం నిర్వహించి, వారి సమస్యలపై చర్చించి సమగ్ర ఆటో డ్రైవర్ల సంక్షేమ విధానాన్ని ప్రకటించాలని బెక్కం జనార్ధన్ కోరారు.

**తెలంగాణ ఆటో డ్రైవర్ల సంక్షేమం కోసం 20 ప్రధాన డిమాండ్లు**

తెలంగాణ ఆటో డ్రైవర్ల కోసం ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి.

అర్హత కలిగిన ప్రతి ఆటో డ్రైవర్‌కు వార్షిక ఆర్థిక సహాయం అందించాలి.

ప్రతి ఆటో డ్రైవర్‌కు ప్రమాద బీమా రక్షణ కల్పించాలి.

డ్రైవర్లు, వారి కుటుంబ సభ్యులకు ఆరోగ్య బీమా పథకం అమలు చేయాలి.

ప్రమాదంలో మరణించిన ఆటో డ్రైవర్ కుటుంబానికి తగిన ఆర్థిక పరిహారం అందించాలి.

వృద్ధాప్యంలో పనిచేయలేని డ్రైవర్లకు నెలవారీ పెన్షన్ అందించాలి.

ఆటో డ్రైవర్ల పిల్లల విద్యకు ప్రత్యేక ఆర్థిక సహాయం అందించాలి.

ఆటో డ్రైవర్లకు తక్కువ వడ్డీ రుణ సదుపాయం కల్పించాలి.

ఆటో మీటర్ చార్జీలను ఇంధనం, నిర్వహణ ఖర్చులకు అనుగుణంగా పునఃసమీక్షించాలి.

పర్మిట్, ఫిట్‌నెస్, ఇన్సూరెన్స్ తదితర ఖర్చులపై రాయితీలు కల్పించాలి.

చిన్న ఉల్లంఘనలకు విధించే జరిమానాల విషయంలో సహేతుకమైన విధానం తీసుకురావాలి.

అక్రమ వసూళ్లు, అనవసర వేధింపులను అరికట్టేందుకు ప్రత్యేక ఫిర్యాదు వ్యవస్థ ఏర్పాటు చేయాలి.

పెరుగుతున్న ఇంధన ధరలను దృష్టిలో ఉంచుకుని ఆటో డ్రైవర్లకు ఇంధన రాయితీపై ప్రత్యేక విధానం రూపొందించాలి.

పాత ఆటోల స్థానంలో పర్యావరణహిత కొత్త ఆటోలు కొనుగోలు చేసేందుకు ప్రత్యేక ప్రోత్సాహక పథకం తీసుకురావాలి.

యాప్ ఆధారిత రవాణా వ్యవస్థలో ఆటో డ్రైవర్ల ఆదాయం, కమిషన్, పని పరిస్థితులకు రక్షణ కల్పించాలి.

జిల్లా స్థాయిలో ఆటో డ్రైవర్ల ప్రతినిధులతో ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేయాలి.

ఆటో డ్రైవర్ల కుటుంబాల ఆర్థిక భద్రత కోసం సమగ్ర "ఆటో డ్రైవర్ కుటుంబ సంక్షేమ పథకం" ప్రకటించాలి.

ప్రతి పట్టణం, మండల కేంద్రంలో అధికారిక ఆటో స్టాండ్లు ఏర్పాటు చేయాలి.

ఆటో డ్రైవర్లకు తగిన పార్కింగ్ సౌకర్యం కల్పించి, అనవసర వేధింపులను నివారించాలి.

ప్రభుత్వం వెంటనే ఆటో డ్రైవర్ల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి సమగ్ర సంక్షేమ విధానాన్ని ప్రకటించాలి.

ఆటో డ్రైవర్ల జీవనోపాధి, కుటుంబ భద్రత మరియు సామాజిక సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని పై డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని జనసేన పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నాము

ఈ కార్యక్రమంలో జనసేన సీనియర్ నేత బెక్కం జనార్ధన్ మరియు సీనియర్ నాయకులు గట్ల శ్రీకర్, వినీత్, జైపాల్ రెడ్డి, ప్రవీణ్, నరేష్,అజయ్ పాల్గొన్నారు.

# గ్రామాల్లో సమస్యలు సృష్టిస్తే కఠిన చర్యలు

## ఎస్సై సుజన్ కుమార్.

**రైల్వే కోడూరు ఆగస్టు 24 రిపబ్లిక్ న్యూస్.**

స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా గ్రామాలలో ఎలాంటి అవాంఛనియ సంఘటనలు సృష్టించకుండా జాగ్రత్తగా ఉండాలని రౌడీ షీటర్లకు సమస్యాత్మక వ్యక్తులకు హెచ్చరిక జారీ చేస్తున్నామని సబ్ ఇన్స్పెక్టర్ సుజన్ కుమార్ అన్నారు. ఓబులవారిపల్లె మండలం బొమ్మరం గ్రామంలో స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా ప్రజలకు అవగాహన సదస్సు సోమవారం నిర్వహించినట్లు ఆయన తెలిపారు గ్రామంలో ప్రజలు తమ ఓటును నిర్భయంగా వినియోగించుకోవాలని ఎవరు ఎలాంటి సంకోచాలకు లోను కాకుండా భయపడకుండా ఉపయోగించుకోవాలన్నారు ప్రజలకు పూర్తి భద్రత ఏర్పాట్లు చేయడం జరుగుతుందని సుజన్ కుమార్ అన్నారు గ్రామంలో సమస్యలు సృష్టించే వ్యక్తులు రౌడీలు గానీ అతిగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన వారిని హెచ్చరించారు,

ఈ సందర్భంగా గ్రామ ప్రజలతో మాట్లాడుతూ, గ్రామంలో వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలు సజావుగా జరగాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు మరియు హింసత్మక చర్యలకు తావు లేకుండా అందరూ తమ తమ ఓటును వినియోగించుకోవాలని సూచించడం జరిగింది. అలాగే గ్రామంలో ఎవరైనా సమస్యలను సృష్టించే వారిపై ప్రత్యేక దృష్టి ఉంటుందని వాళ్ళు జాగ్రత్తగా ఉండాలని శాంతియుతంగా ఉండే









గ్రామంలో అలజడి సృష్టిస్తే ఎవరిని ఉపేక్షించే లేదని చెప్పడం జరిగింది, గ్రామంలో ఉన్న రౌడీలపై మరియు ట్రబుల్ మంగర్ ను బైండోవర్ చేయడం జరుగుతుంది.

అదేవిధంగా ప్రజలకు కు బాల్య వివాహాలు, గంజాయి మరియు ఇతర మాదకద్రవ్యాల దుష్ప్రభావాలు, పి ఓ సి ఎస్ ఓ చట్టం, సైబర్ నేరాలు, సోషల్ మీడియా వినియోగంలో జాగ్రత్తలు, టీనేజ్ ప్రేమ వ్యవహారాలు మరియు తొందరపాటు ప్రేమ వివాహాల వల్ల ఎదురయ్యే సమస్యలు తదితర అంశాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు.

గ్రామంలో చదువుకుంటున్న విద్యార్థులు తమకు బస్టాప్ లోను వచ్చి పోయే దారిలోనూ సమస్యలు ఎవరైనా కలిగిస్తే పోలీసుల దృష్టికి తీసుకువస్తే అవసరమైన సహాయం అందిస్తామని తెలిపారు. విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి, చదువుపై దృష్టి సారించి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని, అత్యవసర సమయంలో 112 కు కాల్ చేయాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పెద్దలు విద్యార్థులు యువకులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం మండల కేంద్రం ఓబులవారిపల్లె లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా ఎస్పీ మరియు డి.ఎస్.పి ఆదేశాల మేరకు రైల్వేకోడూరు సిఐ డి శ్రీనివాసులు పర్యవేక్షణలో ఎస్సై సుజన్ కుమార్ విద్యార్థులకు డ్రగ్స్ మాతకు ద్రవ్యాలు తదితర అంశాలపై విద్యార్థులకు సోమవారం అవగాహన కల్పించారు విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని చదువు పట్ల శ్రద్ధ శక్తులు చూపుతూ ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు పోలీసు సిబ్బంది పాల్గొనడం జరిగినది.

### జిల్లాలో ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ ( సర్- 2026)

## ప్రక్రియపై ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ పర్యటన

**: జిల్లా కలెక్టర్ రాజ కుమారి గణియా**



**నంద్యాల బ్యూరో, ఆగస్టు 24 (రిపబ్లిక్ న్యూస్).**
భారత ఎన్నికల సంఘం ( ఈసీఐ) చేపట్టిన ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (సర్ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ -2026) ప్రక్రియలో భాగంగా నంద్యాల జిల్లాలోని 6 అసెంబ్లీ నియోజకవర్గాలకు ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్‌గా నియమితులైన శ్రీమతి పి. ప్రశాంతి, ఐ.ఏ.ఎస్. గారు ఆగస్టు 25, 26 తేదీలలో జిల్లాలో పర్యటించనున్నారు అని జిల్లా కలెక్టర్ రాజ కుమారి గణియా తెలిపారు.లిఆగస్టు 25 న ఉదయం 10 గంటలకు నంద్యాల నుంచి బయలుదేరి 134ఆళ్లగడ్డ, 135శ్రీశైలం, 139నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించనున్నారు.అనంతరం సాయంత్రం 4.30 గంటల నుంచి 5.30 గంటల వరకు నంద్యాల ఆర్అండ్‌బీ అతిథి గృహంలో జాతీయ, రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించనున్నారు. అనంతరం నంద్యాల లోనే రాత్రి బస చేయనున్నారు.ఆగస్టు 26న ఉదయం 9.30 గంటల నుంచి 10.30 గంటల వరకు జిల్లాలోని అన్ని వీఆర్వోలు, ఏ ఈ ఆర్ ఓ లతో సమీక్ష సమావేశం నిర్వహించి సర్ ప్రక్రియ పురోగతి, ఓటర్ల జాబితా సవరణకు సంబంధించిన అంశాలను సమీక్షించనున్నారు. సర్ ప్రక్రియను ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలు, కాలపరిమితికి అనుగుణంగా పారదర్శకంగా, సమర్థవంతంగా పూర్తి చేసేందుకు అధికారులకు అవసరమైన సూచనలు, మార్గదర్శకాలు ఇవ్వనున్నారు

## పాణ్యం పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్

**పెండింగ్ కేసుల దర్యాప్తు వేగవంతం చేయాలి - ఎన్ఫోర్స్మెంట్ పై ప్రత్యేక శ్రద్ధ వహించండి.**




**పాణ్యం ప్రతినిధి ఆగస్టు 24 రిపబ్లిక్ న్యూస్** స్థానిక మండలంలోని ఎస్పీ సునీల్ షోరాణ్ పాణ్యం పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న జిల్లా ఎస్పీ ముందుగా స్టేషన్ వద్ద ఉన్న ఫిర్యాదుదారులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారి సమస్యలను చట్టపరిధిలో పరిశీలించి, న్యాయం జరిగేలా తగిన చర్యలు తీసుకుంటామని భరోసా కల్పించారు.అనంతరం పోలీస్ స్టేషన్ పరిసరాలు, లాకప్ గదులు, రికార్డ్ రూమ్, ప్రాపర్టీ రూమ్ తదితరాలను జిల్లా ఎస్పీ క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం స్టేషన్‌లో చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలను పరిశీలించి, ఆయా కేసుల దర్యాప్తు పురోగతి, దర్యాప్తులో ఎదురవుతున్న సమస్యలు తదితర అంశాలపై పోలీసు అధికారులను అడిగి తెలుసుకున్నారు.

అలాగే స్టేషన్‌లో నిర్వహిస్తున్న వివిధ రికార్డులను పరిశీలించిన జిల్లా ఎస్పీ గారు, అన్ని రికార్డులను ఎప్పటికప్పుడు క్రమబద్ధంగా, పూర్తి వివరాలతో అప్డేట్‌లో ఉంచాలని అధికారులకు సూచించారు. ప్రాపర్టీ కేసుల దర్యాప్తులో నాణ్యతతో పాటు వేగాన్ని పెంచి, పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.మీ పోలీస్ స్టేషన్ పరిధిలో నేరాల నియంత్రణకు ఎన్‌ఫోర్స్‌మెంట్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని, పోలీసుల ఉనికి ప్రజలకు స్పష్టంగా కనిపించే విధంగా విజిబుల్ పోలీసింగ్‌ను విస్తృతంగా నిర్వహించాలని జిల్లా ఎస్పీ సూచించారు. నేరాలు జరిగిన అనంతరం స్పందించడమే కాకుండా, నేరాలకు అవకాశం లేకుండా ముందస్తు నేర నియంత్రణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

అదేవిధంగా రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి కారణాలను విశ్లేషించి, సంబంధిత శాఖల సమన్వయంతో తగిన నివారణ చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఆదేశించారు.ప్రజలకు మరింత సమర్థవంతమైన పోలీసింగ్ సేవలు అందిస్తూ, వారి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని, శాంతిభద్రతల పరిరక్షణతో పాటు నేర నియంత్రణలో నిరంతరం అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ పోలీసు సిబ్బందికి సూచించారు.

## ఎట్టకేలకు ఒక దొంగను పట్టుకున్న పోలీసులు

**మరో ఇద్దరి కోసం గాలింపు చర్యలు**



**బండి ఆత్మకూరు ,ఆగస్టు 24 ,(రిపబ్లిక్ న్యూస్):** బండి ఆత్మకూరు మండల వ్యాప్తంగా విద్యుత్ మోటార్ల కాపర్ వైర్లు ఎత్తుకెళుతూ రైతన్నలకు కంటిమీద కునుకు లేకుండా చేసిన దొంగల్లో ఒకడిని ఎట్టకేలకు పోలీసులు పట్టుకున్నారు. వీటికి సంబంధించి ఎస్సై జగన్మోహన్ తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. పరమటూరు, సంత జూటూరు ,బండి ఆత్మకూరు గ్రామాల సరిహద్దులో వరుసగా కరెంటు మోటార్ల కాఫర్ వైరు కోసి దొంగిలిస్తూ రైతులకు ఇబ్బందులకు గురి చేస్తున్న దొంగల్లో ఒకడైన దుర్గా ప్రసాద్ ను సోమవారం అరెస్టు చేసినట్లు రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై వెల్లడించారు. ఇటీవల పరమటూరు గ్రామానికి చెందిన రైతులు శంకర్, శేఖర్ తో పాటు మరో పది మంది రైతులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ఈ క్రమంలో నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాన్ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ సుస్మిత పర్యవేక్షణలో నంద్యాల రూరల్ సీఐ శ్రీనివాసరెడ్డి నేతృత్వంలోని తాము మూడు బృందాలతో రాత్రిపూట పొలాల్లో గస్తీ తిరుగుతూ దొంగతనాలకు గల ఆధారాలు సేకరించి నిందితులను గుర్తించడం జరిగిందన్నారు. వీరిలో బండి ఆత్మకూరు మండలం నారపురెడ్డి కుంట గూడేనికి చెందిన ఆదేన్న, మహానంది మండలం, అబ్బీపురం గ్రామానికి చెందిన దుర్గాప్రసాద్, గడివేముల మండలం, బిలకల గూడూరు గ్రామానికి చెందిన సుంకన్న అను ముగ్గురు వ్యక్తులు కలిసి వరుస దొంగతనాలు పాల్పడుతూన్నారని తెలిపారు. నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టిన క్రమంలో ఈ కేసులో నిందితుడు అయినటువంటి దుర్గాప్రసాద్ బండి ఆత్మకూరు ఎంపీడీవో ఆఫీసు సమీపాన ఉన్న ఓంకారం ముఖ ద్వారం వద్ద అనుమానాస్పదంగా కనిపించాడనీ తెలిపారు. దీంతో అతన్ని అదుపులోకి తీసుకొని విచారించగా ముగ్గురు కలిసి దొంగతనం చేసినట్లు దుర్గ ప్రసాద్ ఒప్పుకున్నాడని ఎస్సై తెలిపారు. ఈ క్రమంలో అతని వద్ద నుంచి రూ.20 వేలు నగదు, ఒక మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకున్నట్లు ఆయన వెల్లడించారు. మరో ఇద్దరి నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు ఎస్సై తెలిపారు. కాగా మండలంలోని ఇతర ప్రాంతాల్లో దొంగతనాలకు పాల్పడిన నిందితులను పట్టుకోవలసి ఉంది.

## జనగణన హ్యాండ్‌బుక్ డేటా సేకరణ నాణ్యత తో చేపట్టాలి

**: జిల్లా కలెక్టర్ రాజ కుమారి గణియా**




**నంద్యాల బ్యూరో, ఆగస్టు 24 (రిపబ్లిక్ న్యూస్).**
జన గణన హ్యాండ్‌బుక్ (డిసిహెచ్బి) డేటా సేకరణ, వేకెంట్/లాక్డ్ ఇళ్ల హెచ్ ఎల్ బి) సర్వే ప్రక్రియలపై జిల్లా కలెక్టర్, డిస్ట్రిక్ సెన్సెస్ ఇంచార్జ్ అధికారిని విష్ణు మాధురి తో కలిసి సోమవారం కలెక్టరేట్ లోని పి జీ ఆర్ ఎస్ సమావేశ మందిరంలో ఆర్‌డీవోలు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఇతర జిల్లా అధికారులతో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జనగణన హ్యాండ్ బుక్ డేటా సేకరణ నాణ్యత తో చేపట్టాలనీ, జనగణన హ్యాండ్‌బుక్ డేటా సేకరణ ప్రక్రియ ఈ నెల 17వ తేదీ నుంచి సెప్టెంబర్ 15వ తేదీ వరకు కొనసాగుతుందని తెలిపారు. ఇప్పటికే వారం రోజుల సమయం పూర్తయినందున, మిగిలిన గడువులో వేగవంతంగా డేటా సేకరణను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. విలేజ్ డైరెక్టరీ, టౌన్ డైరెక్టరీ పరిధిలో విద్య, వైద్యం, భూమి, నీటిపారుదల, బ్యాంకింగ్, వ్యవసాయం తదితర 9 ప్రధాన విభాగాలకు సంబంధించిన సంఖ్యాత్మక సమాచారాన్ని కచ్చితంగా సేకరించి నమోదు చేయాల్సి ఉంటుందని తెలిపారు. విలేజ్ ఆఫీసర్లు, టౌన్ ఆఫీసర్లు తమకు కేటాయించిన డి సి హెచ్ బి యాప్/పోర్టల్‌లో సమాచారాన్ని నమోదు చేసి సమర్పించాలనీ అన్నారు. ఛార్జ్ ఆఫీసర్లు సెప్టెంబర్ 15 తర్వాత డేటాను పరిశీలించి ఆమోదిస్తారని, ప్రతి అంశానికి సంబంధించిన సమాచారానికి సంబంధిత శాఖను సమాచార మూలం గా స్పష్టంగా తెలపాలన్నారు. వేకెంట్/లాక్డ్ ఇళ్ల సర్వే జిల్లా వ్యాప్తంగా గుర్తించిన 2,865 హెచ్ఎల్బి బ్లాకులకు గాను ఇప్పటివరకు 103 బ్లాకుల సర్వే పూర్తికాగా, 2,613 బ్లాకుల సర్వే ఇంకా పెండింగ్‌లో ఉందని తెలిపారు. హెచ్ ఎల్ ఓయాప్‌లో నమోదైన ఖాళీ లేదా తాళం వేసిన ఇళ్లకు సంబంధించిన కారణాలను ఎన్యుమరేటర్లు క్షేత్రస్థాయిలో పరిశీలించి, వలసలు లేదా ఇతర కారణాలను యాప్‌లో వెంటనే నమోదు చేసి ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. హెచ్ ఎల్ బిసర్వే ప్రక్రియను కూడా సెప్టెంబర్ 15 వ తేదీలోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఇతర ప్రభుత్వ కార్యక్రమాలు, రాబోయే ఎన్నికల విధులు ఉన్నప్పటికీ, అధికారులు సమన్వయంతో పనిచేస్తూ డిసిహెచ్బిడేటా సేకరణ, హెచ్ ఎల్ బిసర్వే ప్రక్రియలకు ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. నిర్దేశిత గడువులోగా అన్ని ప్రక్రియలను పూర్తి చేసి, డేటా ఖచ్చితత్వం, నాణ్యతను నిర్ధారించాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర జాతీయ స్థాయి అధికారుల తనిఖీల్లో జిల్లా వెనుక పడకుండా ఉండేందుకు ప్రత్యేక అధికారిగా విష్ణు మాధురి ప్రతి మండలాన్ని స్వయంగా సందర్శిస్తూ సిబ్బందికి శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు.

## జలధార -జలహారతి పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి, పనులలో పురోగతిని పెంచాలి

**: జిల్లా కలెక్టర్ రాజ కుమారి గణియా**




**నంద్యాల బ్యూరో, ఆగస్టు 24 (రిపబ్లిక్ న్యూస్).**
జలధార- జల హారతి పనులను వేగవంతంగా ప్రారంభించి, క్షేత్రస్థాయిలో పనుల పురోగతిని పెంచాలని జిల్లా కలెక్టర్ రాజ కుమారి గణియా ఆదేశించారు. సోమవారం ఉదయం పీజిఆర్ఎస్ హాలు నందు త్రాగునీరు, జలధార- జల హారతి కార్యక్రమం అమలు, పనుల ప్రగతిపై జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. లిజిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జలధార కార్యక్రమాన్ని నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి, పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మొదటి విడత జలధార - జల హారతి కార్యక్రమం కింద జిల్లాలో 2,103 పనులను పూర్తి చేసి జాతీయ స్థాయిలో ప్రశంసలు పొందినట్లు తెలిపారు. లిఈ పనుల ప్రగతిని పరిశీలించేందుకు జాతీయ జల మిషన్ బృందం మిత్తూర్, జూపాడు బంగ్లా, నందికొట్కూరు మండలాల్లో పర్యటించనున్నట్లు వెల్లడించారు. రెండవ విడతలో మంజూరైన జల ధార పనులను కూడా వేగవంతంగా ప్రారంభించి, క్షేత్రస్థాయిలో పనులలో పురోగతిని పెంచాలని కలెక్టర్ ఆదేశించారు.లిఆత్మకూరు, నంద్యాల, బండి ఆత్మకూరు, గోస్పాడు, మిత్తూర్ మండలాల్లో ఇంకా జీరో ప్రగతి నమోదు కావడంపై పై జిల్లా కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు వెంటనే క్షేత్రస్థాయిలో పనులను ప్రారంభించి, ప్రతి పనికి జియో-ట్యాగింగ్ పూర్తి చేసి, ఫొటోలను సంబంధిత యాప్‌లో అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. లిజలధార -జల హారతి కార్యక్రమం పనుల్లో ఎలాంటి జాప్యం లేకుండా వేగం పెంచి, నిర్దేశిత లక్ష్యాలను సాధించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులకు స్పష్టం చేశారు. ప్రతి మండలంలో పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షించి, పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. లిజిల్లాలో గ్రామీణ ప్రాంతాలలో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. తాగునీటి ఎద్దడి ఏర్పడినప్పుడు సమస్య పరిష్కారానికి గ్రామపంచాయతీ నిధులను వినియోగించాలన్నారు. జలధారజలహారతి కార్యక్రమాల అమలులో ఎలాంటి జాప్యం లేకుండా సమన్వయంతో పనిచేసి, జిల్లాను మెరుగైన పనితీరు కలిగిన జిల్లాల జాబితాలో ముందంజలో నిలిపేందుకు కృషి చేయాలని తెలిపారు

## అర్జీల పరిష్కారంలో బియాండ్ ఎస్ఎల్ఏ వెళ్లకూడదు

**పిజిఆర్ఎస్ కు 335 ప్రజా దరఖాస్తులు**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**







**నంద్యాల బ్యూరో, ఆగస్టు, 24 (రిపబ్లిక్ న్యూస్).**
ప్రజా పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా స్వీకరించే ప్రజా అర్జీలను బియాండ్ ఎస్ఎల్ఏ వెళ్లకుండా పరిష్కరించేలా చర్యలు జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాల్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం అనంతరం వివిధ అంశాలపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్, డిఆర్ఓ రామునాయక్, పిజిఆర్ఎస్ నోడల్ ఆఫీసర్ ఉమామహేశ్వరి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... ప్రజా సమస్యల అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం సహించేది లేదని, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పి జి ఆర్ ఎస్)పై నిర్వహించిన సమీక్షలో జిల్లాలో 4,543 ఫిర్యాదులు పెండింగ్‌లో ఉండగా, 76 ఫిర్యాదులు రీ-ఓపెన్ కావడంపై జిల్లా కలెక్టర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. అర్జీల పరిష్కారంలో బియాండ్ ఎస్ఎల్ఏ వెళ్లడం ద్వారా జిల్లా ర్యాంకింగ్‌పై ప్రతికూల ప్రభావం పడుతుందని, అధికారులు ఫిర్యాదుల పరిష్కారంలో ఎలాంటి నిర్లక్ష్యం వహించరాదని కలెక్టర్ అధికారులను హెచ్చరించారు. అదే విధంగా రీ-ఓపెన్ అర్జీలను తక్షణమే పరిష్కరించాలని అందులో భాగంగా ఆత్మకూరు ఆర్డీవోపరిధిలో 527, నంద్యాల ఆర్డీవో పరిధిలో 591 రీ-ఓపెన్ అర్జీలు ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. తహసీల్దార్లు ఫిర్యాదుదారులకు సమగ్రంగా, సరైన సమాధానాలు ఇవ్వకపోవడం వల్లే అర్జీలు తిరిగి రీ-ఓపెన్ అవుతున్నాయని పేర్కొన్నారు. ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, ఫిర్యాదుదారుడికి సరైన పరిష్కారం అందించడంతో పాటు సముచితమైన సమాధానం నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు.వచ్చే వారంలోగా జిల్లాలో పెండింగ్‌లో ఉన్న పి జి ఆర్ ఎస్ అర్జీలన్నింటినీ సమన్వయంతో పరిష్కరించి, రీ-ఓపెన్ అర్జీలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

**రెవెన్యూ క్లినిక్స్ ద్వారా 160 అర్జీల స్వీకరణ**

భూ సమస్యలను సమగ్రంగా పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన రెవెన్యూ క్లినిక్స్ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నామని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ క్లినిక్స్ ద్వారా భూ సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి వేగంగా పరిష్కరించే అవకాశం ఉందన్నారు. రెవెన్యూ క్లినిక్స్ ద్వారా మొత్తంగా 160 దరఖాస్తులు స్వీకరించగా వాటిలో రెవెన్యూ, గ్రామ/వార్డు సచివాలయ సేవలకు సంబంధించినవి 3, అడంగల్ సవరణలకు సంబంధించినవి 7, చుక్కల భూముల క్రమబద్ధీకరణ, 22-ఎ భూములకు సంబంధించినవి 16, అసైన్డ్ భూములు, భూ ఆక్రమణలకు సంబంధించినవి 61, రెవెన్యూ కోర్టు విచారణలు/ఆర్ఓఆర్‌కు సంబంధించినవి 41, సర్వే, రీ-సర్వేలకు సంబంధించినవి 13, దేవాదాయ, వక్ఫ్ భూములకు సంబంధించినవి 19గా ఉన్నాయని కలెక్టర్ వివరించారు.

**పిజిఆర్ఎస్ ద్వారా స్వీకరించిన కొన్ని ప్రజా సమస్యలు**

1) మిడ్తూరు మండలానికి చెందిన షేక్ ఫరీదా తను వైకల్యంతో బాధపడుతున్నానని తనకు సదరం సర్టిఫికేట్ మంజూరు చేయించగలరని కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు సమర్పించారు.

2) గోస్పాడు మండలం, పసురపాడు గ్రామానికి చెందిన కొడతలపల్లె రాజారావు వృద్ధాప్య పింఛను మంజూరు చేయించగలరని కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు సమర్పించారు.

3) డోన్ మండలం, యు.కొత్తపల్లి గ్రామానికి చెందిన రైతు ఎస్.నజీర్ బాషా ప్రభుత్వం రైతులకు ఇస్తున్న ఆర్థిక సహాయం రైతన్న మీ కోసం క్రింద జమ అయ్యే నగదు జమ కాలేదని అందుకు తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు సమర్పించారు.

## పీజీఆర్ఎస్ ఫిర్యాదుల పరిష్కారంలో అధికారుల నిర్లక్ష్యం

**వాస్తవాల నిర్ధారణకు స్వతంత్ర సమీక్ష కమిటీ ఏర్పాటు చేయాలి**



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 24)**
ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)లో నమోదవుతున్న ఫిర్యాదుల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని కౌన్సిల్ ఆఫ్ సివిల్ రైట్స్ అండ్ విజిలెన్స్ (సీసీఆర్వీ) ప్రతినిధులు ఆరోపించారు. కలెక్టరేట్‌లో జరిగిన ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరిని కలిసి ఈ మేరకు ఫిర్యాదు చేశారు.ఫిర్యాదుదారుల సమస్యలు పూర్తిస్థాయిలో పరిష్కారం కాకముందే, కేవలం కాగితాలపై 'పరిష్కరించబడింది' అంటూ ఎండార్స్‌మెంట్లు ఇచ్చి ఫిర్యాదులను మూసివేస్తున్నారని సీసీఆర్వీ జనరల్ సెక్రటరీ వై. కిషోర్ కుమార్ రెడ్డి ఆరోపించారు. ఈ అంశంపై వాస్తవాలను నిర్ధారించేందుకు తక్షణమే స్వతంత్ర సమీక్ష కమిటీని ఏర్పాటు చేసి క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టాలని కలెక్టర్‌ను కోరారు.

జిల్లా నలుమూలల నుంచి రెవెన్యూ, విద్య, వైద్యం, ఉపాధి, సంక్షేమం తదితర సమస్యలపై ప్రజలు పీజీఆర్ఎస్‌ను ఆశ్రయిస్తున్నారని, అయితే కొన్ని సందర్భాల్లో 'విచారణ చేస్తున్నాం', 'మరింత సమయం అవసరం' వంటి కారణాలు చూపుతూ పూర్తి పరిష్కారం లేకుండానే ఫిర్యాదులను మూసివేస్తున్నారని కిషోర్ కుమార్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వ వ్యవస్థపై ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించేందుకు గతంలో పరిష్కరించబడినట్లుగా చూపిన అత్యధిక ప్రాధాన్యత గల ఫిర్యాదుల్లో కొన్నింటిని ఎంపిక చేసి స్వతంత్ర కమిటీతో పునఃసమీక్షించాలని కోరారు. ముఖ్యంగా 2026 ఫిబ్రవరి, మార్చి నెలల్లో నమోదై, ఏప్రిల్‌లో పరిష్కరించినట్లు ఎండార్స్‌మెంట్లు ఇచ్చిన ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో నిష్పాక్షికంగా పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు.

ప్రతి నెలా పరిష్కరించిన అత్యధిక ప్రాధాన్యత గల ఫిర్యాదుల్లో కొన్నింటిని ఎంపిక చేసి, అవి నిజంగా పరిష్కారమయ్యాయా లేదా కేవలం ఫిర్యాదులను మూసివేశారా అనే అంశంపై నిష్పాక్షిక విచారణ నిర్వహించాలని డిమాండ్ చేశారు. ప్రతి ఫిర్యాదుపై జరిగిన విచారణ, తీసుకున్న చర్యలు, సమస్య పరిష్కారమైన విధానం తదితర వివరాలతో సమగ్ర చర్యల నివేదికను రూపొందించి కలెక్టర్ కార్యాలయానికి సమర్పించేలా అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని కోరారు.పీజీఆర్ఎస్ వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనం పెంపొందితేనే ప్రజల్లో ప్రభుత్వ యంత్రాంగంపై విశ్వాసం మరింత బలపడుతుందని కిషోర్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సీసీఆర్వీ సంస్థ అధ్యక్షులు దండి విద్యాసాగర్, జనరల్ సెక్రటరీ వై. కిషోర్ కుమార్ రెడ్డి, ఈసీ మెంబర్ విజయ్ కుమార్ పాల్గొన్నారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic144@gmail.com